Reg. No. 1118.

Founder · K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor · S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 27-6-42 * No. 88

315398

విజయసాధకమగు యుద్ధతంత్రము

చర్చిలు రూజ్వెల్టుగార్లు నిర్ణయమునకు వచ్చిరి

ఈజిప్టు పడిపోదని చర్చిలుగారి ధైర్యము

వాషింగుటన్ సంభాషణలలో రషియా పాల్గొనుచున్నది

వాషింగ్టను, జూను 26.—

మిత్రమండలి ఎట్టిఫలితములను వాంఛించుచున్నదో, అట్టిఫలితములను సమకూర్చు యుద్ధతంత్రమును చర్చిలు, రూజ్వెల్టుగార్లు నిర్ణయించుచున్నారని కాంగ్రెసునాయకులు ధైర్యముగ నున్నారు

వీరి సంభాషణలలో రషియాప్రతినిధి యగు లిట్వినాఫ్ గారుకూడ పాల్గొనుచున్నారని ప్రకటింపబడినది. చర్చిలు-రూజ్వెల్టు సమావేశములో రషియాప్రతినిధి పాల్గొనుటకు ఇదే ప్రథమము

సంభాషణలలోరషియాపాల్గొనుచున్నది

వాషింగ్టను, జూను 26. —

చర్చిలు రూజ్వెల్టుగార్లు రషియా రాయబారియగు లిట్వినాఫ్ గారితో దీర్ఘమగు సంభాషణలు జరుపుచున్నట్లును, చాలా వివరములనుగురించి చర్చలు జరుపుచున్నట్లును రూజ్వెల్టుగారి కార్యదర్శియగు స్టీల్ గారు చెప్పిరి. నిన్న కూడా సంభాషణలు కొనసాగెను

సైనిక సంప్రతింపులు

బ్రిటను రషియా అమెరికాసంయుక్తరాష్ట్రముల సైనిక సాకాదళ విమానదళాధికారులు కలసి విడిగా సంప్రతించుకొనుచున్నారు.

చైనాతో రాయబారములు

వాషింగుటను సంభాషణలలో పూర్తిగ పాల్గొనిన వీలనునట్లు అమెరికా సంయుక్తరాష్ట్రములలోని చైనా రాయబారి హోదా హెచ్చించినట్లు అమెరికా సంయుక్తరాష్ట్రప్రభుత్వమువారు ప్రకటించిరి చైనా అమెరికా సంయుక్తరాష్ట్రములమధ్య సాగుచున్న రాయబారములకు ఇతను తోడ్పడును.

ఈజిప్టువిషయమై చర్చిలుగారి ధైర్యం

వాషింగుటను, జూన్ 26.—

అపజయములను చులకన చేయుటయు, ఆధారములేని ఆశాపూరితమైన తోస్యములు చెప్పుటయు అలవాటులేని బ్రిటిషుప్రధాని చర్చిలుగారు ఈజిప్టువిషయమున ఏమాత్రము నిరాశ చెందుటలేదు. ఈజిప్టుపరిస్థితులను గురించి లండనులోను, కైయిరోలోను బ్రిటిషు ప్రముఖులు పడుచున్న ఆందోళన చర్చిలుగారికి లేదు. టోబ్రూకు పతనము వారిని అణుమాత్రమైనను చలింపజేయజాలక పోయెను. దీనినిబట్టిచూచినచో ఈజిప్టు పడిపోకుండ రక్షించుకొనుట మిత్రమండలి యుద్ధతంత్రములో ముఖ్యమైనభాగమని చెప్పవచ్చును.

కనడాప్రధాని ధైర్యము

ఒటావా, జూను 26 —

చర్చిలు రూజ్వెల్టుగార్లతో సంభాషణలు జరిపి కనడాకు తిరిగిపోయిన కనడాప్రధాని మెకన్జీకింగు గారిట్లు చెప్పిరి —

"మిత్రమండలి బలము ఇప్పుడున్నంత హెచ్చుగాను కట్టుదిట్టముగాను యుద్ధారంభమునుండి ఎన్నడును లేదు. ఇప్పుడు కలగుచున్న తాత్కాలిక అపజయములు విజయమును ఆలస్యమొనరించవచ్చును గాని విజయమును నిరోధింపజాలవు"

అమెరికా ఆయుధోత్పత్తి

గరిష్టప్రమాణం త్వరలో సాధించగలము

రూజ్‌వెల్టు ప్రకటన

వాషింగ్టన్, జూను 26 —

ఒక నెలలో 4000 విమానాలు 1500 టాంకులు లక్ష ఫిరంగులు అమెరికా ఉత్పత్తి చేస్తున్నట్లు అధ్యక్షుడు రూజ్‌వెల్టు ప్రకటించెను. ఆయుధసామగ్రి ఉత్పత్తివిషయమున త్వరలోనే గరిష్టపరిమాణమును సాధించుట జరుగునని వారు చెప్పిరి

అమెరికా ఆయుధోత్పత్తి రేటును ప్రస్తావిస్తూ అధ్యక్షుడు రూజ్‌వెల్టుగారు యింకా యీలాగు చెప్పిరి "మనము ఆయుధాలను యింకా విరివిగా ఉత్పత్తి చేస్తాము గరిష్టపరిమాణమును త్వరలో సాధించగలము. మే మాసంలో మనము దాదాపు 4000 విమానాలు, 1500 టాంకులు 2000 పెద్ద ఫిరంగులు విమానఘ్నశతఘ్నులు (టాంకులపై నెలకొల్పే ఫిరంగులు విమానఘ్నశతఘ్నులుగా) తయారుచేశాము ఒకనెలలోనే మనము అన్నిరకాల మరఫిరంగులను 50 వేలకుపైగా తయారుచేశాము. ఈసంఖ్యలో చిన్న మరఫిరంగులు చేరలేదు వాటినికూడా కలిపితే శతఘ్నులసంఖ్య లక్షకు పైబడును. మనకు చాలా చాలా ఆయుధాలు కావలసియున్నవి. అధికతరముగా ఆయుధాలను తయారుచేస్తాము."

సోవియటు ప్రధాన కౌన్సిలు ఎన్నికలు

యుద్ధకారణంవల్ల వాయిదావేయబడుట

మాస్కో, జూన్ 27.—

సోవియటు ప్రధాన కౌన్సిలు ఎన్నికలు యుద్ధకారణంవల్ల ఒక సంవత్సరం వరకు వాయిదావేయబడె నని యీవాళ ఉదయం అధికారరీత్యా ప్రకటింపబడెను

నెనార్ సునెరగారు

రోము, జూను 26:—

స్పెయిను విదేశాంగమంత్రి సెనార్ సునెర్ గారు నిన్న సాయంత్రం రోమునుండి స్పెయినుకు వెళ్లిరి.

దిల్లీవై విమానదాడి

లండను, జూను 26 —

వైరుతి పసిఫికు మిత్రమండలి ప్రధాన కార్యాలయమునుండి శుక్రవారం వెలువడిన ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

మన బాంబరు విమానాలు రాత్రి పూట దిల్లీమీద క్రిందుగా ఎగురుతూ శత్రువు ఆక్రమించియున్న భవనాలకు బాంబులు గుప్పించి తగులునట్లు పడవేసి వీటివల్ల పెద్దమంటలు లేచెను మన కేమి నష్టం కలుగలేదు.

దిల్లీ అనే పట్టణం జపాను ఆక్రమితి పోర్చుగీసు టిమారులో కలదు

మాస్కోలోని జపాను రాయబార వర్గంలో సంచలనం

మాస్కో, జూన్ 26.—

యం. మొలటోవుగారు లండను వాషింగ్టనులకు వెళ్లి వచ్చినప్పటి నుండి యిక్కడి జపానీయ రాయబార వర్గాలలో విశేషసంచలనం యుంటున్నది

జపానీయరాయబారి సాటో గారు యిటీవల జరిగిన సోవియటు ప్రధాన కౌన్సిలుసభకు హాజరైరి

విశ్వాసరాహిత్య తీర్మానం

మరికొన్ని సవరణలు

కార్మికపక్షం వైఖరివల్ల కమ్యునిస్టుసభ్యుల కేర్పడిన చిక్కు

లండను, జూన్ 26 —

లిబియాచర్చ కామన్సుసభలో జరుగు రెండుదినములందు కనీసం డజను ప్రతిపాదనలు గాని, సవరణలుగాని ఉపపాదింపబడగలవు.

ఇవాళటి ఎజెండాపత్రమున 6 క్రొత్త ప్రతిపాదనలు కనుపించినవి. ఒక ప్రతిపాదన ప్రభుత్వమునందు విశ్వాసము ప్రకటించుచున్నది మరొక తీర్మానము డిఫెన్సుమంత్రి పదవిని ప్రధాని మరొకరికి ఇచ్చివేయవలెనని కోరుచున్నది ఇంకొక తీర్మానము లిబియా యుద్ధనిర్వహణ, ఆయుధసన్నాహములనుగురించి తక్షణమే విచారణ జరుపవలెనని కోరినది.

"కాని యుద్ధకేంద్రనిర్వహణయందు విశ్వాసములేదు" అని సర్ జాన్ వార్డులా మిల్నీ గారు ప్రతిపాదించిన అభిశంసన తీర్మానమునకు అనుకూలంగానో, ప్రతికూలంగానో వోటుచేయుటగురించే చర్చ జరగవచ్చును

సోషలిస్టు సభ్యులస్థితి

పార్లమెంటులో అభిశంసనతీర్మానము దాఖలు చేసిన తర్వాత అందులో సంతకము చేసిన కొందరు తమపేర్లను ఉపసంహరించినాగు కార్మికపక్షం ఆ తీర్మానాన్ని ఎదిరించడానికి అధికారరీత్యానిర్ణయించినది గనుక్కట్టి తీర్మానమున సంతకంచేసిన ఏడుమందికి సోషలిస్టుసభ్యులస్థితి చిక్కుగా నుండగలదు. లిబియా వ్యవహారముల గురించి విచారణ జరుపవలసిన దని కోరుసంగతి ఇంకా నిర్ణయంకాలేదు

కామన్సు ఉపఎన్నిక

ప్రభుత్వఅభ్యర్థి పరాజయం

లండను, జూను 26 —

కామన్సుసభకు మాల్డన్ యూనేసనుండి జరిగిన ఉప ఎన్నికలో ప్రభుత్వ అభ్యర్థికి పరాజయం కలిగినట్లు యీవాళ ప్రకటింపబడెను. స్వతంత్ర అభ్యర్థి టిడ్రిబర్గుగారు తన యిరువురి ప్రత్యర్థులను 5993 భేదముతో ఓడించి విజయం గాంచెను డ్రిబర్గుగారికి 12219 ఓట్లు లభించెను పరాజయం పొందిన ప్రభుత్వి అభ్యర్థి ఆర్. జే. వాంట్ గారికి 6226 ఓట్లు, మరొక ప్రత్యర్థి మాత్యూస్ గారికి 1476 ఓట్లు లభించెను.

ఆర్జంటైను నావ ముప్పు

సెనేటు అనుమతి

బొనెస్ అయర్సు, జూను 26 —

రియోటెర్సీరో అనే ఆర్జంటినా నావపై దెబ్బతీసి మంచుట ఆర్జంటైను రాజ్యాధికారానికి భంగమునిగాను, అంతర్జాతీయ న్యాయశాస్త్రం అతిక్రమించుట యనిగాను దెలుపుతూ యిందుకు తగు రీతిని అనుమతిని తెలుపాలని ఆర్జంటైను సెనేటు ఏకగ్రీవముగా తీర్మానము ఆమోదించెను.

బ్రిటను బాంబరు



గూరముగనుండు శత్రుస్థానరములను బాంబుచేయుటకై బ్రిటిషువారిచే అధికముగ ఉపయోగింపబడుచున్న విక్కర్సు వెలింగుటను బాంబరు. ఈ విమానములు రెండు రోల్సు రాయిస్ ఇంజనులచే నడుపబడుచున్నవి. శత్రువులకు ఈ విమానములదెబ్బ బాగుగా తెలియును.

బ్రిటిష్ సేనలను దాటిపోవుటకు శత్రుప్రయత్నం

మెర్సామట్రూకు 30 మైళ్లదూరమున కొలదిపోరాటము

శత్రువు తోస్తాకు సమీపముగానే పోవుచున్నాడు

లండను, జూను 26:—

ఈజిప్టులో శత్రుసేనలు మెర్సామట్రూకు 30 మైళ్లదూరమునన్నవి బ్రిటిషుసైనికదళములు పోరాడుచు వెనుకకు తగ్గుచున్నవి. వెద్దయుద్ధ మింకను జరుగలేదు

మెర్సామట్రూ మొదలైన స్థలములలో గల బ్రిటిషుసేనలను చుట్టివేసి వీలైనంత త్వరగా ముందుకుపోవుటకే శత్రుసేనల ప్రయత్నమని లండనులోని బ్రిటిషుప్రభుత్వాధికారు లనుకొనుచున్నారు

లండను, జూన్ 26.—

బ్రిటిషు ప్రభుత్వాధికారు లింకను ఇట్లు చెప్పిరి —

"ప్రధాన బ్రిటిషుసైన్యముతో ఇంకను యుద్ధము ప్రారంభముకాదు. తీవ్రయుద్ధము సాగించుటకు కన బ్రిటిషుసైన్యము మెర్సామట్రూవద్ద వేచియున్నది. జర్మను పురోగమనపువడి కొంతితగ్గినట్లు బ్రిటిషు ప్రకటనలో కలదు. కాని వెనుకనుంచి చాలాజర్మను సైనికదళములు, టాంకుదళములు ముందుకు వచ్చి చేరుచున్నవి. అవి మెర్సామట్రూకు 30 మైళ్ల దూరములో కలవు వాటిని బ్రిటిషు సైనికదళములు విమానములు అనేకరీతుల వేధించుచున్నవి. బ్రిటిషుసైనిక స్థానములను చుట్టుకొనిపోవుట శత్రుసంకల్పము ఇట్లు ఎంతదూరము శత్రువు ముందుకు పోగలుగునను నేటి ప్రధానమైన ప్రశ్న. లిబియాలో గజాలాలో జర్మను లేర్పరుచుకొన్న స్థానమునకును, ఇప్పుడు ఈజిప్టులో జర్మనులు వచ్చిన స్థలమునకును దూరము సుమారు 150 మైళ్లు. ఇంత దూరమునుండి నుండిపోవుచున్న ఎంతలో సప్లయిలు, సైనికసహాయము వచ్చుట కష్టము. ఈజిప్టులో శత్రువు ముందుకు చొచ్చుకొని పోవుకొలదిని, ఈ దూరము ఎక్కువగును."

శత్రువు తోస్తాను అనుసరించుట

కెయిరో, జూను 26 —

రాయిటరు విలేఖరి వృత్తాంతము —

"మార్పుగా పురోగమనము సాగించుటలో శత్రువు తోస్తాకు సమీపముగానే పోవుచున్నాడు సముద్రతీరమునకును, మెర్సామెట్రూకు పాడు సైలుమార్గమునకును మధ్య నున్న 5 మైళ్ల వెడల్పుగల ప్రదేశము దాటి యింకను దక్షిణమునకు వచ్చుటలేదు

శత్రువు సరాసరి సూయజుకాలువవంకకు పోవునా?

జర్మనులు సైలునదీప్రదేశము మీదుగా సరాసరి సూయజుకాలువవంకకు దారి తీసె

(3-వ పేజి చూడుడు)

మాస్కో పరిసరమున జర్మను విమానదాడి

మాస్కో, జూను 26.—

14 జర్మను బాంబర్లు మాస్కోకు కొంత దూరమున దాడి గావింప ప్రయత్నించెను. 6 శత్రు విమానములు కూల్చబడెను, అని సోవియటు అధికారులు ప్రకటించిరి.

చైనావారి ప్రతిఘటన

మూడు రాష్ట్రాలలో సాగుచున్నది

లన్సియోనవద్ద రెండువేల శత్రునష్టము

చుంకింగు, జూను 26.—

మూడు రాష్ట్రములలో జపానీయవిజృంభణను చైనీయులు అరికట్టిరని ఇవాళరాత్రి చైనీయ అధికారప్రకటనద్వారా తెలిసినది

30 పెద్ద ఫిరంగులు, అనేక విమానముల సహాయముతో 10 వేల మంది జపాను సైనికులు పాన్సీ-హోనాను పరిహద్దున లిన్సియన్ దగ్గర కొండలలోని చైనీయులపై దాడి జరిపిరి. 48 ఘంటలసేపు యుద్ధం జరిగిన మీదట జపానువారు తిరుగగొట్టబడిరి. జపానువారికి రెండువేల జననష్టం కలిగెను. చైనావారు 400 మంది మాత్రమే నష్టమైరి. కియాంగ్సీరాష్ట్రంలో క్వాంగ్సీనువద్ద తీవ్రమైన దాడులు, దారుణమైన పన్నీయుద్ధము జరిగినను చైనీయులు తమ స్థావరములను నిలబెట్టుకొనిరి.

3 జపానుఫైటర్ల నాశనం

బొంబాయి, జూను 26:—

సోమవారంనాడు హెంగ్యాంగుమీద జరిగిన విమానయుద్ధమున మూడు జపానుఫైటర్లు కూల్చబడిన వని చైనా విమానబలములోని ఏ. వి. జి. వారు నిన్నటి ప్రకటనలో ధ్రువపరచిరి.-అని చుంకింగునుండి వార్త వచ్చినది. మరి మూడు కూడ బలిగొనబడెనని అనుకుంటున్నారు గాని ఈ సంగతి ఇంకా ధ్రువపడలేదు

చర్చిలుగారు ఇంగ్లాండు చేరిరి

లండను, జూను 27 —

బ్రిటిషుప్రధాని చర్చిలుగారు అమెరికా నుండి తిరిగి ఇంగ్లండుకు సురక్షితంగా చేరిరని అధికారరీత్యా ప్రకటింపబడెను

ఆవెరిల్ హారిమనుగారు కూడా ఖారి పార్టీలో కలిసి వచ్చినారు.

చీలి నిర్ణయం

ఆక్సిసుతో సంబంధం తెంచుకొనకూడదు

సాంటియాగోడీచిలీ, జూన్ 26 —

యుద్ధంలో చేరనిదేశంగా నుండాలనే వైఖరిని సమర్థించి ఆక్సిసుతో రాజ్యాంగ సంబంధాలను త్రెంచుకోడం తగదని నిరాకరిస్తూ చిలియను సెనేటు ఒక ప్రతిపాదనను ఆమోదించెను. ఇద్దరు కమ్యూనిస్టులు మాత్రం ప్రతికూలురుగా నుండిరి. చిలియొక్క అంతర్జాతీయస్థితినిగూర్చి ప్రభుత్వ ప్రకటనకూడా ఆమోదింపబడెను.

THE MARSHALL "HINDUSTAN" COLD-STARTING CRUDE OIL ENGINE



కొనటకు ఖర్చు తక్కువ. పనిచేయించుటకు ఖర్చు తక్కువ.

పంపింగు యంత్రములు, పిండిమరలు, వడ్లమిల్లులు, నూనెమిల్లులు వగైరాల డ్రైవింగుకు కొద్దివర్ యూనిట్‌గల హిందూస్థాన్ ఇంజన్లు శ్రేష్ఠమయినవి.

MARSHALL SONS & CO (INDIA) LTD.

CALCUTTA · BOMBAY · MADRAS · CAWNPORE · KARACHI · LAHORE · RANGOON

బ్రెమెను

జర్మనీలో యుద్ధపరిశ్రమల ముఖ్యకేంద్రము

వెయ్యిబాంబర్లదాడికి గురియగుట

లండను, జూను 26.—

నిన్నరాత్రి వేయికిపైగా బ్రిటిషు విమానములు బ్రెమెన్‌పై దాడి జరిపినవి. 53 విమానములు తిరిగి రాలేదని తెలిసినది.

జర్మనీలో రెండవ పెద్దరేవు

బ్రెమెన్ జర్మనీలో రెండవ పెద్దరేవు మాత్రమే గాక జలాంతర్గామి నిర్మాణశాలలు, విమానపోర్టరీలు మొదలగు అనేక ముఖ్య యుద్ధపరిశ్రమలకు స్థానమైయున్నది. వేయి బాంబర్ల దాడి జరుపుట ఇది మూడోసారి ఇవాళ మధ్యాహ్నంకూడ బ్రెమెన్‌నగరము తగలబడుచుండెనని అధికారరీత్యా తెలుపబడినది. పరిశీలన విమానములు చాలా యెత్తున తిరిగివచ్చి, ఇంకా మంటలు లేచుచున్న వని తెలిపినది.

75 నిమిషముల దాడి

బ్రెమెన్‌పై దాడి 75 నిమిషములసేపు కేంద్రీకరించి దాడిజరుపబడెను. అందులో బాంబరు, ఫైటరు, కోస్తా, సైన్యసహకార వర్గములవి మానములు పాల్గొన్నవి కలోనుపై బరుపబడినదాడికంటె బ్రెమెనుపై దాడి 15 నిమిషములసేపు తక్కువగా జరిగినది రాత్రివేళ చాలా తక్కువగాబట్టిన్నీ, ప్రయాణం చాలాదూరం కాబట్టిన్నీ బాంబర్లు తెల్లవారిన తర్వాత బయలుదేరి తిరిగి వచ్చినవి. ఆ రాత్రి చాలావరకు బ్రెమెన్‌ను మేఘము లావరించియుండెను కాని మేఘాలక్రిందికి దిగిన విమానముల సిబ్బంది అనేక పెద్దమంటలను చూచినట్లు తెలిపిరి మేఘాలపైన మంచి వెన్నెల ఉండినది. ఫైటర్లకుబాగా అనుకూలంగా ఉండెను.

అనేక ఫీకరపోరాటములు జరిగినవి కొన్ని జర్మను ఫైటర్లను సముద్రంలోనికి కూల్చినట్లు కొందరు రియర్‌గన్నర్లు తెలిపిరి.

బ్రెమెన్‌పై నిన్నరాత్రి బ్రిటిషు విమానములు దాడి జరిపినట్లు అధికార జర్మను వార్తాసంఘము ఒప్పుకొన్నది

52 విమానముల నష్టము

బ్రెమెన్‌పై దాడిలో 52 విమానములు నష్టమైనవి బ్రిటిషు బాంబరువర్గము ఒక్క రాత్రి చర్యలలో ఇంతనష్టమును ఇదివరకెన్నడును పొందియుండలేదు ఇంతకు ముందు చాలా యెక్కువ నష్టం కలిగినదికలోనుదాడిలో అప్పుడు 1100 విమానములలో 44 తిరిగిరాలేదు

దాడిలో కష్టములు

రాయిటరు విమానవిలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు —

బ్రెమెన్‌పైకివెళ్లిన వేయికిపైగా బాంబర్లు అన్నీకూడ దట్టమైన మేఘాలవల్ల పూర్తిగా ఆరేవుపై కేంద్రీకరించి దాడి జరుపలేకపోయినవి. మబ్బులేనిరాత్రియై, గురి బాగా కనుపించినప్పుడు బాంబర్లు నేరుగావెళ్లి దెబ్బ తీయగలవు. మళ్లీ వెళ్లనుకూడ గలవు కాని నిన్నరాత్రి ఉండిన పరిస్థితులలో ఒక్క గురి మీద వేయిపైగా బాంబర్లు కేంద్రీకరించబడినప్పుడు, పైలట్లు చుట్టూ తిరిగి మబ్బులలో సందుఉందేమో చూడవలసి అసాధ్యమైనపని. రాత్రితక్కువ, ప్రయాణకాలం, అనేక విమానములు ఈదేశంలో చాలా లోపలిభాగమునుండి బయలుదేరవలసి వచ్చుట ఇవన్నీ గమనిస్తే, సాధించిన ఫలితాలకు 52 విమానముల నష్టము ఎక్కువకాదు

లాహోర్వైదాడి

లండన్, జూన్ 26.—

విమానమంత్రివర్గంవారు ఇవాళ (శుక్రవారం) రాత్రి ఇట్లు ప్రకటించిరి.—

"ఇవాళ సాయంత్రం బోస్టను బాంబర్లు స్పిట్ఫయిరుజట్లరక్షణక్రింద వెళ్లి లాహోర్వైలోని శత్రుస్థావరములను బాంబు చేసినవి ఇతరజట్లు చెర్బుర్గునుండి బలోను వరకు ఫ్రెంచికోస్తాను విహరించినవి. ఒకశత్రువిమానము నాశన మొనర్చబడినది. మనఫైటరు ఒకటి కనిపించుటలేదు ఇవాళ ఉదయము గస్తీకి వెళ్లినవాటిలో మనఫైటరు ఒకటి తిరిగిరాలేదు."

ఇంగ్లాండులో శత్రువిమానవిహారము

లండన్, జూన్ 26 —

విమానమంత్రివర్గప్రకటన ఇట్లు తెలిపినది:

ఇవాళ సాయంత్రం చాలాసేపైనతర్వాత రెండు శత్రువిమానములు దక్షిణ ఇంగ్లాండు కోస్తా జిల్లాపై కొద్దిసేపు ఎగిరినవి. అవి మరఫిరంగులను ప్రయోగించుటవల్ల కొంత నష్టం కలిగిందికాని జనహాని కలుగలేదు."

WANTED

BOMBAY TECHNICAL INSTITUTE (Government-recognised), Bombay 27, provides intensive short-time Courses in Radio Servicing, Radio Engineering, Electrical Engineering Wireless Telegraphy, etc, for non-matric to Intermediate standard students Moderate fees Government Certificates and Diplomas. Hostel attached New Management, Illustrated Prospectus on two anna postage. Apply PRINCIPAL

EDUCATIONAL

"చింతాద్రిపేట హైస్కూలునందు నాన్‌లాంగ్వేజి సబ్జెక్టులు తెలుగులో బోధింపబడును. త్వరలో హెడ్మాష్టరునకు దరఖాస్తు చేసికొనుడు."

బందరు హిందూ కాలేజి హైస్కూలు, బ్రాంచీలు.
ప్రయివేటు అడ్మిషనులు
ఇంతవరకు ప్రయివేటుగా చదువు కొని యీసంవత్సరము హైస్కూలులో 4, 5 తరగతులలోను 1, 2, 3 ఫారములలోను చేరదలచిన పిల్లలకు జూలై 4-వ తేదీ నుండి పరీక్షలు జరపబడును. పరీక్షకు వెళ్లు లేబిలు 1-7-42 తేదీన స్కూలు నోటీసు బోర్డునందు వేయబడును. పరీక్షకు హాజరు కావలసినవారు యీలోపుగా నిర్ణయింపబడిన ఫీజును కట్టి పేరు రిజిస్టరు చేయించుకొని పరీక్షకు హాజరు కావలసినది.
V. RAMAYYA,
Headmaster

కావలెను

శ్రీ భవాని సౌండ్ స్టూడియోస్ లిమిటెడ్ చింతామణి (మైసూరుస్టేటు) వారి వాక్చిత్రములలో ఆక్టు చేయను అనుభవశాలులు పురుషులు, స్త్రీలు ఆక్టర్లు కావలెను. వివరములకు 0 1-6 పోస్టేజి బిళ్లలతో వ్రాయుడు.

బొంబాయిలో యింటివద్ద 10, 6 సం॥ముల యీడుగల బాలికలకు చదువు చెప్పుటకు ఒక ఆంధ్ర స్త్రీ (బ్రాహ్మణులు గాని లేక యితర కులము వారు గాని) కావలెను. భోజనము, నివాసము ఉచితముగా యేర్పాటు చేయబడును. వివరములకు:
వి. బి. ఆర్.
డిప్యూటి సైన్సు సెక్రెటరీ, బొంబాయి

అడ్రసు మార్పు

ప్రస్తుతయుద్ధపరిస్థితులచే కాకినాడ కాపురస్తులు డాక్టరు లంక రామారావుగారి ఆఫీసు తాత్కాలికముగా తణుకు మార్చడమైనది హోమియో మెడికల్ హాలు వేల్పూరురోడ్డు, తణుకు.

టెండరు నోటీసులు

కడపజిల్లాబోర్డులో "కడపవేల్పు" రోడ్డు 44/5 మైలునుండి 47/8 వ మైలు వరకు" (కుర్లిఘాటు) రిపేర్ల పనులకుగాను 6-7-1942 తేది సాయంత్రం 2 గంటలోపుగా, టెండర్లు దాఖలు చేయవలెను టెండరుఫారములు ఇంజినీరింగు ఆఫీసులలో యివ్వబడును. ఎస్టిమేటువగైరాలు జిల్లాబోర్డు ఇంజినీయరుగారి ఆఫీసులో కాని, లోకల్ ఫండు ఆసిస్టెంటు యింజినీయరుగారి ఆఫీసులో కాని, లేక లోకల్ ఫండు ఓవర్‌సీయర్ ఆఫీసులలో కాని చూడవచ్చును.
(సం.) టి. వి. సూర్యనారాయణ,
జిల్లాబోర్డు ఇంజినీయరు, కడప.

గర్భ బహిష్టు
నివారణకు, దంపతి-సుఖ, భయ లేకుండా, నిశ్చయముగా పనిచేయుచు శాశ్వతముగా ఆపుటకు రు 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0 ప్రసవము, సులభమయిన ప్రసవము 24 గంటలలో పూర్తిప్రసవము పెరుగు 2-5-0. కాంట్రాక్టుకుడు పిసిగా, బడును రిజిష్టర్డు పార్సెలు కరపత్రమును చూడుడు జాబులు యింగ్లీషులో వ్రాయుడు
KAVIRAJ M KAVYATIRTHA (Jalpaiguri)
Branch.70, CORNWALLIS ST, Calcutta

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముపలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.
గుణములేనికో డబ్బు తిరుగుచేయుము గంటలో వీర్యవంతుడు కట్టివరచి ఉలూనము కలిగించును 60 మాత్రలు రు. 5, పూర్తిబలం పెంచుటకు క్రీమ్ రు 3 పిసా (సైపూతకు)
Dr A S Murthy, Chicacole.

గంటల పంచాంగం

చిత్రభానుసం॥ నిజజ్యేష్ఠశు॥ పౌర్ణమి
1942 సం॥ జూను 28 ఆదివారం
ఆ॥ పా సా 6-14 మూ సా 6-53
వర్జ్యం సా 5-24 మొ 6-53 కు.
శు॥ ప్రథమ జూను 29 సోమవారం
సా॥ ప్ర ప 3-48 పూపా సా 5-15
వర్జ్యం రా 12-46 మొ 2-16 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ జూన్ 27 తేది శనివారము

5 వ ది ఆంధ్రమహాసభ

శ్రీ డి. గోవిందదాసుగారి అధ్యక్షతను, తెనాలియందు సమావేశమైన రాష్ట్రీయ ఆంధ్రమహాసభయందు నిమ్నజాతుల అభ్యున్నతికి సంబంధించిన విషయము లనేకము చర్చకువచ్చినవి. వానిలో ముఖ్యమైనది అస్పృశ్యతానివారణ గాంధిమహాత్ముడును కాంగ్రెసును గావించుచున్న కృషివలన, ప్రజాహృదయమున అస్పృశ్యతాభావము చాలవరకు తొలగిపోయినది. వేలకొలది వత్సరములుగ వచ్చుచున్న ఆచారము ఒక్కమారు పూర్తిగ లదృశ్యమైపోవుట దుస్సాధ్యము ఈ విషయమున సవర్ణ హైందవులయందు గల్గుచున్న మానసిక పరిణామముతోబాటు, హరిజన ప్రజాబాహుళ్యము నందు గూడ ప్రబోధము వ్యాపించుచుండు నెడల, శీఘ్రతరంబె సత్వరఫలితములు లభించును. ఇందుకొరకే, గోవిందదాసుగారు హరిజనులయందు గల 'మాల, మాదిగ మొదలగు చీలికలను తొలగించుకొని సంఘమును ఇతోధికముగ నభివృద్ధిపరచుకొనవలె" నని యుద్బోధించి యుండిరి. ప్రతిగ్రామమునందును ఆది ఆంధ్ర సంఘముల నెలకొల్పుకొని తమహక్కుల కొరకు పోరాడవలెనని శ్రీ బి. ఎస్. మూర్తిగారు గావించిన సూచనను ఆది ఆంధ్ర ప్రజాబాహుళ్యము అనుసరించుచో, నీ సంస్కరణమును సత్వరముగ సాధించుకొనవచ్చును. సాధారణముగ సాంఘిక ప్రత్యేకసంస్థలు, జాతీయతకు భంగకరమైనను, నిమ్నజాతుల ప్రస్తుతస్థితియందిట్టి సంఘముల ప్రయోజనమును కాదనుటకు వీలులేదు.

ప్రజాహిత జీవితమును, ఇతర వర్గములవారితో సరిసమాన మగు అవకాశములు, నిమ్నజాతులకు గూడ లభింపజేయుటకుగాను, స్థానిక సంస్థలయందు అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు ఎన్నుకొనుటలో, నిమ్నజాతులవారికి గూడ ప్రాతినిధ్యము కలుగవలెనని ఈ సభయం గోకతీర్మానముగా వింపబడెను. న్యాయమగు నీ కోరికను దేశమునందన్ని పక్షములవారును అంగీకరించెదరని నమ్మవచ్చును. చెన్నపురి కార్పొరేషనునందును, బొంబాయి కార్పొరేషనునందును, ఈపదవులను నమతులవారిగా వేల్చేరు సాంఘికులకు లభింపజేయునట్టి సంప్రదాయము లిదివరకే అమలునందున్నవి. అవసర మగు మార్పులతో ఇట్టి ఆచారమును, ఈ రాష్ట్రము నందలి ఇతర స్థానిక సంస్థలకు గూడ నర్పింప జేసుకొనవచ్చును. మహాభారీ సందర్భమున, జనాభాను బట్టి ప్రభుత్వోద్యోగములయందు ప్రాతినిధ్య మొసగవలెనని గూడ కోరిరి. ఉద్యోగ శాఖలయందు దిపుడు నిమ్నజాతుల సంఖ్య చాలతక్కువ. విద్యా విషయములయందు వీరు వెనుకబడియుండుటయే ఇట్టిస్థితి కింతవరకును కారణము. ప్రభుత్వమువారీలోపమును సవరించుటకు, సాంఘిక ప్రాతినిధ్య సూత్రమును అమలు పరుపుచున్నారు. నిమ్నజాతులయందు విద్యార్హతలు అభివృద్ధి పొందినకొలదియు, వారికి న్యాయముగు ప్రాతినిధ్యము నొసగుట కెవరును ఆక్షేపింపజాలరు. భారతీయులయందు, సాంఘికవిభేదము లంతరించి, ఏకజాతీయభావము పూర్తిగ వ్యాపించువరకును ఇట్టి సాంఘిక ప్రాతినిధ్యాందోళనను తప్పించుకొనుట సాధ్యము గాదు.

ఆది ఆంధ్రులు, సాంఘికముగను, ఆర్థికముగను, ఎంత వెనుకబడియున్నను గూడ, భారత స్వాతంత్ర్యాశయమున మాత్రము, ఇతర వర్ణములవారి కేమాత్రమును వెనుకంజ వేయకుండుట ప్రశంసింపదగియున్నది. వెంటనే భారతదేశ సంపూర్ణస్వాతంత్ర్యము నంగీకరింపవలెననియు, భావిభారత రాజ్యాంగము ప్రజాప్రతినిధిపరిషత్తుచే నిర్ణయింపబడవలెననియు ఈ సభవారు తీర్మానించిరి. ఎవరో కొందరు వ్యక్తులు, నిమ్నజాతులపేర స్వాతంత్ర్యోద్యమమును దిగనాడుచున్నను, నిమ్నజాతుల ప్రజాబాహుళ్యము మాత్రము, సత్వరస్వాతంత్ర్య సిద్ధినే గాఢముగ వాంఛించుచున్నదని ఈ తీర్మానమువలన స్పష్టపడగలదు.

వ్యాఖ్యలు-విమర్శలు

యుద్ధంవల్ల ఎనుమతి దిగుమతులకు ఆటంకం ఏర్పడింది. దేశంలోవుండే పరిశ్రమలన్నీ క్రమంగా యుద్ధ పరిశ్రమలకింద మారిపోతున్నాయి. కాబట్టి, ఈ పరిస్థితుల్లో భారత ప్రజలు తాము ధరించే వస్త్రాలకైన విదేశాలపైన గాని, స్వదేశీ మిల్లులపైన గాని ఆధారపడి ప్రయోజనంలేదు సాధ్యమైతే యుద్ధం జరుగుతున్న దేశాల్లో గుడ్డలకరువు చెప్పటానికి అలవికాకుండా వుండ భారతదేశానికి ఇంతవరకూ అంతటి స్థితిపట్టలేదు.

* * *

ఖద్దరు వుత్పత్తికీ, ఖద్దరు వ్యాప్తికీ ప్రస్తుతం యేర్పడినంత అవసరం ఇదివరకెన్నడూ యేర్పడలేదు భారతదేశంలో మిల్లులన్నిబందైనప్పటికీ, ఖద్దరు వుత్పత్తిని ప్రోత్సహించినట్లయితే యీయావద్భారత దేశానికి చాలినంత వస్త్రం లభించగలదు భారతదేశంలో ఖద్దరు పరిశ్రమను పునరుద్ధరించినందుకు భారతీయులు గాంధిమహాత్ముడికీ, కాంగ్రెసుకూ కృతజ్ఞతాబద్ధులై వుండతప్పదు

* * *

అన్నవస్త్రాలకు రెంటికీ లోటులేకపోతే సరిపోతుంది ఏవిలేకున్నా కాలం గడిపి వెయ్యవచ్చు అన్న వస్త్రాలు రెండిటిలోనూ ఇండియాను స్వయంసమృద్ధంగా చెయ్యటమే కాంగ్రెసు కార్యక్రమం యొక్క ప్రధానోద్దేశం. ఆహారధాన్యాలను పండించడం యెంతో అవసరమో, ఇంటింటరాట్నాన్ని వెలయింపజేసి, ఖద్దరు వ్యాప్తిని అధికంచేయటం అంత అవసరమని గాంధి మహాత్ముడు చేసిన విజ్ఞప్తి వృధాపోదని విశ్వసిస్తున్నాము.

* * *

ఆహార పదార్థాలకూ తదితర నిత్యావసరాలకూ కొదవలేకుండా చూడటం ఎంత అవసరమో, మామూలు ధరలకు ఈ వస్తువులన్నీ లభించేట్టు చూడటం కూడా అంత ముఖ్యమే ఈ మధ్య చెన్నపట్టణంలో ఎక్కెరకరు వేర్పడి ప్రజలు అనేకవిధాల యిబ్బంది పడవలసివచ్చింది అంతకుపూర్వం పంట చెరుకు దొరకక ప్రజలు నానా అవస్థపడ్డారు ప్రభుత్వం వారీమారు పంటచెరుకుయొక్క ధరలను నిర్ణయించి, అంతకుపైన అమ్మరాదని శాసించడంవల్ల ప్రజలకంతో మంచిచేసినవారైనారు. నగరంలో అంతేలా పంటచెరకే వలలకు పుష్కలంగా లభించే ఏర్పాటులుకూడా చేస్తారని నమ్ముకున్నాం

* * *

బెంగాలులో హిందూ - మహమ్మదీయ ఐక్యమత్యం కోసం ప్రయత్నాలు జరగటం, నాన్నాగారి ముస్లిం లీగుపక్షపు బలులు బెంగాలుప్రధాని ఫజులుల్ హక్కుగారు కొత్తి ముస్లింపక్షాన్నొకదాన్ని ప్రారంభించడం, ఇవి జరిగినందులకే

దేశరక్షణచట్టం అమలు

సం॥ రా॥ కాంగ్రెసు సంఘం ఉపాధ్యక్షుని అరెస్టు

లక్నో, జూన్ 26 —
సంయుక్తరాష్ట్రాల రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘము ఉపాధ్యక్షుడు మౌలానా హుసేను అహమదు మదనీగారు పంజాబుకు వెళుతూవుండగా నిన్న మీరాన్పూరులో వీరిని అరెస్టుచేశారు. జూలైనెల 6 వ తేదీ మొదలు వార్ధాలో జరగనున్న భారతకాంగ్రెసు కార్యసంఘ సభకు రావలెనని మౌలానా అజదుగారు మదనీగారికి ఆహ్వానము పంపారు

భారతకాంగ్రెసు సభ్యునిఅరెస్టు

వార్ధా, జూన్ 26 —
భారత కాంగ్రెసు సంఘసభ్యుడు బాబా రాఘవ్‌దాస్ దేశముఖు విరూల్కరు గారిని నిన్న రాత్రి అరెస్టుచేశారు. వీరు వెనుక నాగపూరు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘమునకు వుపాధ్యక్షుడుగా పనిచేశారు.

రైల్వేసంఘ కార్యదర్శి అరెస్టు

కలకత్తా, జూన్ 26 —
తూర్పు బెంగాలు రైల్వే పనివారి సంఘము కార్యదర్శి సుదీర కుమార ముఖర్జీ గారిని నేడు వుదయమున పోలీసు స్పెషలు బ్రాంచివారు అరెస్టుచేశారు.

జపానులోని యుద్ధఖైదీలకు జాబులు

పంపవలసిన విధము

మద్రాసు, జూన్ 26 —
జపానువారి చేతులలకు చిక్కిన సివిలియనుకీ ఖైదీలకు జాబువ్రాయ గోరువారు అరగు రెజిమెంట్లు, ఉనికివ్రాసి c/o ఖైదీల ఇన్ ఫర్మేషన్ బ్యూరో టోక్యోకు వ్రాయవలెను. బిళ్లలంటించక్కర్లేదు. బొంబాయి జి. పి. ఓ. ద్వారా అల్లాంటికిల్సు పంపవచ్చును.

డాకాలో అల్లరులు మళ్లీ ప్రారంభంకావటం పిటన్నిటినీ కలిపి ఆలోచించినట్లయితే డాకాలో జరిగిన హత్యలూ, అల్లరులూ కేవలం సాంఘిక కలహాలవల్ల జరిగినవి కావని అనుమానించటానికి అవకాశం వున్నది.

* * *

అధికారాభిలాషలైన ఎవరో కొందరు వ్యక్తుల స్వార్థపరత్వంవల్లా, సంకుచిత దృష్టివల్లా అమాయకులు నూ, నిరపరాధులైన ప్రజలు దారుణమాల్యిలకు లోనుకావటం సంతాపకరమైనవిషయం. ఇలాంటి అత్యాచారాలను తేలమెత్తకుండా అణచివేయడానికి ప్రభుత్వంవారి ప్రధానకర్తవ్యం సింధులో సైనికశాసనం అమలుజరిపి హుర్‌ల దురాగతాలను అణచినట్లు బెంగాలు ప్రభుత్వం కూడా దుష్టులందరినీ దండించి శాంతిని సంరక్షించాలి

* * *

25 తేదీ వేయి బ్రిటిషువిమానాలు జర్మనీ ముఖ్యరేవుపట్టణాల్లో వొకానొక బ్రెమెన్ మీదికి దాడివెళ్లి విమాన, నౌకా నిర్మాణ పరిశ్రమశాలలను పరశురామ ప్రీతి చేసి వచ్చినవి. జర్మనీదేశపు రేవుపట్టణాల్లో బ్రెమెన్ రెండవది రైల్వేలు, వివిధములైన విమాన, నౌకా నిర్మాణాలు, ఈ పట్టణంలో కేంద్రీకృతమై వున్నవి. జర్మనుసబ్ మెరైనులపల్ల అట్లాంటికుసముద్రంలోనూ, మధ్యధరాసముద్రంలోనూ మిత్రరాజ్యాల నావలకు ఎక్కువనష్టం జరుగుతున్నట్టు బ్రిటిషు రాజ్యాంగ వేత్తలే ఈమధ్య అంగీకరించారు. అందుచేత జర్మను జలాంతర్గాముల నిర్మాణాన్ని మూలవిచ్ఛేదం చేయటానికే బ్రిటిషువారి బ్రహ్మాండమైన విమానదాడుల్ని సాగిస్తున్నారు 25 తేదీచేసినదాడివల్ల బ్రెమెన్ పట్టణం 26 తేది మధ్యాహ్నంవరకూ మహాహ్నిగుండెలా మండిపోతూ వుండెనట 'చేసినవారికి చేసినంత మహాదేవా' అని హిట్లరు ఇంగ్లండుపై చేసిన అక్రమాల కిది తగినశాస్తి అని చెప్పవచ్చు.

* * *

భారతం అంతాటిని ఒక మొగల్ పాదుషాలాలుడైన అభిమన్యుణ్ణీ, వృద్ధుడైన భీష్మాచార్యుణ్ణీ వుద్దేశించి "ఏక్ లడ్కా హై, ఏక్ బుడ్కా (బుడ్డా) హై" అని అన్నాడట! వాళ్లిద్దరూ ఆ మొగలాయి చక్రవర్తికి నచ్చారు కాబోలు!

* * *

ధైర్యసాహసాలు వొకరిసొత్తుకాదు. సాహసప్రదర్శనానికి జాతివిచక్షణతోగాని, వయోభేదంతోగాని పనిలేదు. ప్రతియుగంలోనూ, ప్రతిదేశంలోనూ అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించేవ్యక్తులు కొందరుంటారు బర్మాసంచి ఇండియాకు కాలినడకను బయలుదేరి వచ్చిన వేలకొలది భారతీయుల్లో పదిహేను సంవత్సరాల ప్రాయంగల ఒక బాలకునిచరిత్ర ఆశ్చర్యం కలిగించకమానదు ఈ బాలుడికి తల్లులూ, నెల్లాళ్లూ ఇంకా అరుగుతున్నారట. వీరి తలిదండ్రులు చారిలోనే గడిచారట ఐనప్పటికీ ఈచిన్నవాడు ఈ ఆర్గురు పిల్లలనూ వెంట బెట్టుకొని, అందులో జబ్బుపడిన ఒక కుమారుని బుజంమీద వేసుకుంటూ స్వదేశానికి చేర్చినట.

ఖార్కోవు రంగములో తీవ్రమగు శత్రుదాడులు

తూర్పుదిక్కున జర్మను సేనల పురోగమనము

నెబాస్టపూలువద్ద భీషణసంగ్రామం

మాస్కో, జూను 27 —
సోవియటు అర్ధరాత్రి అనుబంధప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు —
ఖార్కోవ్ వైపున ఘోరముగ పోరాటము జరుగుచున్నది జనావాసములు నిరంతరముగా చేతులు మారుచున్నవి. సోవియటు సైనికులు అక్షరాజ్యసైన్యములకు అపరిమితనష్టము కలిగించుచున్నారు ఖార్కోవు రంగమునందలి ఒకప్రదేశమున 9 జర్మను టాంకులు నాశముచేయబడెను మరియొక ప్రదేశమున 2000 జర్మనులు చచ్చిరి, 4 టాంకులు నాశమయ్యెను జూను 25 తేదీన సోవియటు విమానదళము 89 టాంకులను, కవచిలి మోటార్లను 400 లారీలను, వాగనులను నాశముచేసెను, లేదా పాడుచేసెను మరియు వారు 12 ఫిరంగులను పాడుచేసిరి 1 మండుగుండు కొరారులను, సరుకులు తీసికొనిపోవు రైలును నాశముచేసిరి

తూర్పుగా జర్మనులు ముందుకు వచ్చుచున్నారు

మాస్కో, జూన్ 26 —
ఖార్కోవ్ వైపున జర్మనులు తీవ్రతమమైన దాడులు గావించి, విపరీతనష్టము కలిగినను లెక్కజేయక తూర్పుగా ముందుకు వచ్చుచున్నారు కూపియాన్స్క్ పట్టణములో పోరాట మతితీవ్రముగా జరిగెను ఇచ్చట జర్మనులు గొప్పసైన్యమును, అనేకవందల టాంకులను, చాలవిమానములను కేంద్రీకరించినిరంతరముగా దాడులు గావించిరి కాని సోవియటు రక్షణశ్రేణులను వారు భేదింపజాలకపోయిరి కరువాతే జర్మనులు క్రొత్తసేనలను, టాంకులను, విమానములను తెచ్చుటచే సోవియటు సైనికులు వెనుకకు తగ్గవలసినవారైరి సాధ్యమైనంతవరకు మనసేనలు ప్రతి రక్షణశ్రేణిని రక్షించి, శత్రువును విశేషనష్టము కలిగించిరి

నిరంతర జర్మనుదాడులు

లండన్, జూన్ 26 —
మాస్కోనుండి రూటరు ప్రత్యేకవిలేఖరి ఈ క్రింది విధముగా వ్రాయుచున్నాడు —
ఖార్కోవ్ నైరుతిని 85 మైళ్లదూరమున నున్న కూపియాన్స్క్ రైల్వేజంక్షను తూర్పుగా జనరల్ వాన్ బాక్కు ముందుకు వచ్చుచున్నాడని నేటిరాత్రి యుద్ధరంగమునుండి వార్తవచ్చినది. ఈ పట్టణమును నిన్న ఖాళీచేసిన మార్షల్ టిమోషెంకోగారి సేనలు వెళ్లిపోవుచు శత్రువు వెనుకనుండి దెబ్బతీయకుండ పట్టుదలతో పోరాడుచున్నారు శత్రువులు ఒక్క నిమిషమైనను ఆగకుండ దాడులు గావించుచున్నారనియు, విమాన యుద్ధములు నిరంతరముగా జరుగుచున్నవనియు, రెడ్‌స్టార్ పత్రిక యుద్ధవిలేఖరి తెలిపెను ప్రతి స్థావరమును రష్యావారు తమ సర్వశక్తుల రక్షించుచున్నారు. కూపియాన్స్క్ పట్టుకొనినపుడు జర్మనీవారికి విశేషనష్టము కలిగినది.

గొప్పదాడిని రష్యావారు తిరుగగొట్టిరి

మాస్కో, జూన్ 26 —
రెడ్‌స్టార్ పత్రిక యిట్లు వ్రాయుచున్నది ఖార్కోవ్ ముందు నాజీలు రెండు పెద్ద సైనిక డివిజనులతోను, 400 విమానములతోను గొప్పదాడి గావించిరి కాని రష్యావారు జర్మనులను వెనుకకు తరిమివేసిరి. చాలనష్టపడినమీదట జర్మనులు రష్యావారి స్థావరములపుంజ చొచ్చుకొని రాగలిగిరి. కాని సోవియటు టాంకులు ఘోరముగా పోరాడి 50 జర్మనువిమానములను నాశముచేసెను జర్మనులు పారిపోవలసిన వారైరి. ఈ రంగములో మరియొక ప్రదేశమున రష్యావారు 65 జర్మను టాంకులను పాడుచేసిరి. కొన్నాళ్లక్రిందట మనవారు జర్మనల పురోగమును ఆపగలిగిరి వారు ఆశ్చర్యసైన్యములను పునర్నిర్మించుకొన వలసినవారైరి ఇప్పుడు పోరాటముయొక్క తీవ్రత మరలహెచ్చినది.

సబాస్టపూలువద్ద తీవ్రప్రతిఘటన

లండన్, జూన్ 26 —
ప్రవాదా పత్రిక విలేఖరి నేడు ఈ క్రింది వార్త పంపెను. ఈ వార్తనే మాస్కో రేడియో ఉల్లేఖించెను —
సబాస్టపూలువద్ద స్థితిగతులింకను విషమముగానే యున్నవి జర్మను విమానములు, టాంకులు, పదాతిదళములు ఒకటికంటె నొకటి దాడులు గావించుచున్నవి. ఈశాన్యమున ముందుకు వచ్చి సోవియటు రక్షణశ్రేణులను భేదించుటకు బుధవారమునాడు గూడ జర్మనులు ప్రయత్నించిరి శత్రువు గావించిన అనేక ఘోరదాడులను సోవియట్లు సైనికులు తిరుగగొట్టిరి గురువారము ఉదయము జర్మనులు టాంకులతో సోవియటు ప్రథమశ్రేణి రక్షణములు చొచ్చి వచ్చిరి. విమానములనుండియు, మరఫిరంగులనుండియు వారు అగ్నివర్షము కురిపించిరి. కాని సోవియటు సైనికులు పక్కఅంచలమైనను వెనుకకు వెళ్లలేదు. తరువాత జర్మనులు యింకా రెండుసార్లు దాడులు గావించిరి. కాని వీనినిగూడ సోవియటు సైనికులు తిరుగగొట్టిరి

రష్యనుల తీవ్రప్రతిఘటన

దక్షిణమున నిన్న మొన్న శత్రువులు అనేకదాడులు గావించిరి కాని సోవియటు సైనికులు జర్మనులను వెనుకకు తరిమివేసిరి. చాలదూరప్రదేశములనుండి జర్మనులు క్రొత్త రిజర్వుదళములను యుద్ధములోనికి తీసికొనివానలనిపచ్చెను. గొప్ప పదాతిదళములను మాత్రమేగాక, నూర్లకొలది టాంకులను, అనేక విమానములను జర్మనులుపయోగించిరి సెవస్తోపోల్ పైగొప్ప పోటు ప్రారంభించక పూర్వగనిమే వారు ఘోరమగు దాడులు గావించిరి పోటు ప్రారంభమైన తరువాత దాడులు మరింత భీషణరూపము దాల్చెను పట్టణముమీదను, సోవియటు నావికులమీదను జర్మనులు వేయికంటె యెక్కువ దాడులు చేసిన రోజులు కూడ కలవు అనేకవేల బాంబులు వారు పడవేసిరి వినను, సబాస్టపూలును రక్షించుచున్న వారి పోటుమిని వారు యించుకైనను తగ్గింపజాలక పోయిరి

కొత్త జర్మనుసేనలు

సబాస్టపూలు రంగమునకు క్రొత్తగా 2 జర్మను డివిజనులు, ఒక రుమేనియను డివిజను వచ్చిదిగిన. వి

ఒక మిట్టకై 8 సార్లు దాడి

మాస్కో, జూను 26 —
రెడ్‌స్టార్ పత్రిక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు —
సబాస్టపూలు దుర్గరక్షకులు శత్రుటాంకులను, పదాతిదళములను యెదుర్కొని పట్టుదలతో పోరాడుచున్నారు ఒక మిట్టను పట్టుకొనుటకు జర్మనులు 8 సార్లు దాడులు గావింపవలసివచ్చెను ఈ దాడులలో వారు పదాతిదళమును, 25 టాంకులను, ఫిరంగులను ఉపయోగించిరి సోవియటుసైనికులు వెనకడుగు వేయలేదు. జర్మనులతో బాహాబాహీ పోరాడిరి. 300 జర్మనులు నాశనమైరి. ఆ ఖరుకనాజీలు మిట్టను పట్టుకొనగలిగిరి కాని కనీసము రెండు వేలమంది చచ్చినతరువాతనే వారు దానిని పట్టుకొనగలిగిరి.

రష్యానావ ముంపు

అమెరికా జలాంతర్గామి చర్యయని జపానుపత్రికల ఆరోపణ

లండన్, జూన్ 26 —
రష్యానావ "అంగార్‌స్ట్రాయి" ముంచబడుటకు ముందుగా ఆ నావను ఒక జపాను నావ జపానుకోస్తాకు 130 మైళ్లదూరాన అటుకాయించి సమీప జపానీయరేవుకు పోవునట్లుచేసెను తనిఖీ ముగిసిన మీదట జపానుఅధికారులు నిరూపించిన మార్గమునసే యీనావ బయల్దేరివెళ్లెను మే 1 వ తేదీ రాత్రి జపానుకోస్తాకు 32 మైళ్ల దూరమున యీ నావ టార్పెడో చేయబడెను. అటుతరువాత రెండు జపానీయ జలాంతర్గాములు నీటిపైకివచ్చి, నావికులను తమ పడవలలో నెక్కించుకొని మరొక సోవియటు స్టీమరుపై ఒప్పించెను. నావికులు ప్రస్తుతం హార్బిన్ అను స్థలమున గృహోన్ముఖులై యున్నారు.

జపానుపత్రికల ఆరోపణ

రష్యానావ అంగార్‌స్ట్రాయిని ముంచినది జపానీయ జలాంతర్గామి చర్య కాదనియు, ఆపని అమెరికా జలాంతర్గామి చేసినదనియు జపాను పత్రిక లొకకథను ప్రకటించినవి. ఈ కథ నమ్మదగినది కాదనియు, సందర్భములు బట్టిచూడ యీపని జపానీయ జలాంతర్గామి యే చేసినట్లు విదితమగుచున్నదనియు అంగార్‌స్ట్రాయి నావికులు దెలిపిరి

టర్కీలోని సోవియటు రాయబారి మాస్కో ప్రయాణం

యం. వినోగ్రాడోవుగారు రష్యారాయబారి మాస్కో వెళ్లారు.

మహాత్ముని నూతనోద్యమం

నిర్మాణకార్యక్రమం సాగించువారుకూడ పాల్గొనవలసివచ్చును

మహాత్ముని సూచన

వార్ధా, జూన్ 26. —
నేటిదినము ఇచ్చట జరిగిన ఎ ఐ యస్. ఎ. కార్యవర్గ సమావేశంలో కొంతమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరమిచ్చుచు గాంధిమహాత్ముడు ఇట్లుచెప్పెను -
"సాధారణంగ నిర్మాణ కార్యక్రమము సాగించేవారు కాంగ్రెసు ఉద్యమాలలో పాల్గొనువిషయమున నే నింతవరకు ప్రతికూలుడనై యుంటిని ఏలనగా ఇట్టివారు కాంగ్రెసు ఉద్యమాలలో చేరి జెయిలుకు పోయిన, నిర్మాణకార్యవిధానానికి అవాంతరం ఏర్పడును
కాని ప్రస్తుతం నామనస్సులోవున్న కొత్త కార్యవిధానాన్ని అనుసరించి నిర్మాణకార్యక్రమం సాగించేవారుకూడ జెయిళ్లకు పోవలసిన అవసరమేర్పడు నని తలస్తున్నాను ఈ నూతనోద్యమంలో వీరుకూడ రెండు విస్పష్ట నిర్మాణ నెరవేర్చవలసియుండును"
ఈ సందర్భంలో అహింసపట్ల తనకు గల సంపూర్ణవిశ్వాసాన్ని గాంధిగారు పక్రటించిరి.

బర్మా తిరిగిజయించెదము

బర్మాయందలి చీనా సైన్యాధిపతి నమ్మకము

బొంబాయి, జూన్ 26 —
నిన్న సెంట్రల్ న్యూస్ పత్రికా ప్రతినిధితో మాట్లాడుచు బర్మాయందలి చీనా సైన్యాధిపతి జనరల్ లోచోయింగ్ గారు ఈ క్రింది విధముగా చెప్పిరి.—
మేము బర్మాను వదలిపెట్టను బర్మా సంతతిని తిరిగి ఆక్రమించుకొను టబిసరమని చీనా, అమెరికా సం॥రా॥లు, గ్రేట్ బ్రిటెను దేశములు తలచుచున్నవి. ఇందు విషయమై అభిప్రాయభేదము లేమియులేవు. కొలము పరిపక్వమైనప్పుడు బర్మాయందలి జపానువారిపై తిరుగుబాటు ప్రారంభించు బాధ్యతను ఈ మూడు దేశములు సమష్టిగా నిర్వహించును. జపానువారిని బర్మానుండి పారదోలుటకు కృతనిశ్చయులమై యున్నాము. బర్మాలో జపానువారిపై పోటు - యుటకు అనుక్షణము మేము సన్నాహములు చేయుచున్నాము. తిరుగుపోటు ఎప్పుడు ప్రారంభమగునో నేను చెప్పలేను. కాని యిట్టిపోటు ఒక్కభూమిమీద మాత్రమే జరుగదని చెప్పగలను బర్మాలో యుద్ధము చాటు మణిగినను, ఆ దేశములో మిగిలియున్న చీనాసైనికులు శత్రువులపై చాటుమాటు యుద్ధము సాగించుచున్నారు. విమానములపైనుండి చీనాసైనికులకు ఆహార పదార్థములు, ఇతర సప్లయిలు అందజేయబడుచున్నవి. బర్మాయందలి చీనాసైనికులును మిత్రమండలి సైనికులును చాల అనుకూలభావముగ మెలంగిరి. బర్మాయుద్ధములో నేర్పడిన అనుకూలభావము యింకముందుగూడ నుండునని నేను నమ్ముచున్నాను బర్మాయందలి చీనాసేన ప్రకటించిన ధైర్యసాహసములను, నియమనిగ్రహములను అందరు ప్రశంసించియుండిరి. ధైర్యసాహసములలో చీనాసేనలు మరెవ్వరికిని తీసిపోరు"
చాంకాయేక్‌గారి ఆజ్ఞానుసారము జనరల్ లోచాయింగ్ గారు గత శుక్రవారము విమానములో కలకత్తానుండి చుంకింగు తిరిగివెళ్లిరి. బర్మా యుద్ధమువిషయమై జనరల్ లాగారు యిదివరకే జనరల్ చాంకాయేక్‌గారికి నివేదిక సంపియున్నారు.

మదనమంజరి మాత్రలు
ధాతుక్షీణత, మలబద్ధకము, స్వప్నస్కలితము, పీటికి ఉత్కృష్టమైనవి సుగుణమును ఇచ్చి రక్తమును, వీర్యమును అధికపరచి దేహమునకు ఉత్సాహమును కలిగించును డబ్బీ రూ 1/-
మదనమంజరి ఫార్మసీ, సైనాబాదు మదనాను బెజవాడ శ్రీనివాస్ మెడికల్ స్టోరు, భీమవరం టి నారాయణమూర్తి అండ్ సన్సు

SELLER'S LOTUS HONEY
సెల్లర్సు లోటస్ హనీ
కంటిబ్బు లన్నింటికి, కాటరాక్టు, పైకము అమోనుమైన చిత్రపు, కామెర్లు లందరివద్ద దొర

భోజనానంతర సౌకర్యం

అజీర్తి, పైత్యము, పులిత్రేపులు, వాతము- ఇవన్నీ కడుపులో ద్రావకము ఎక్కువగా నుండి అన్నమును అరుగకుండ చేయుటవల్ల సంభవించును.

ఇకమీద ద్రావకాధిక్యతవల్ల కల్గు బాధలను పొంద నవసరము లేదు. అట్టి బాధ అంకురించు చిహ్నములు కనుపింపగనే రెండు చంచాల ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మెగ్నీషియానో (Phillips' Milk of Magnesia) రెండు ఫిలిప్సు బిళ్లలనో తీసుకొనినట్లయిన అధికముగనున్న ద్రావకమును ప్రతిహతించును. ఫిలిప్సు వల్ల మీ కడుపు తిరిగిమామూలు స్థితికివచ్చి, ఏ విధమైన బాధగ, నొప్పిలేకుండా అన్నము జీర్ణమగును.

ఫిలిప్సు మలబద్ధకమునకు కూడ పనిచేయును. నింపాదిగా మురికిపదార్థము నంతను శరీరములోనుండి తొలగించును. కనుక కడుపును ద్రావకాధిక్యము లేకుండచేయుట మలశోకమును శుభ్రపరచుట అను రెండుపనుల చేయును

ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మెగ్నీషియా (Phillips' Milk of Magnesia) అందరికెమిస్టులు, వ్యాపారస్థుల వద్దను దొరకును. ఇంట వాడుటకు ద్రావకమునగను లేబులో వుంచుకొనుటకు బిళ్లలుగను దొరకును.

Phillips M. 34 V.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

అజంతా చిత్రాలు

ఆనాడు ఏనాడో వ్రాసిన అజంతా చిత్రాలలోని స్త్రీలు అందగత్తెలు. ఆ అందచందాలు ఆ కళాకోమలత్వాలు యీనాటి మహిళామండలిలో అరుదు మాతృత్వానికి అర్హతనిచ్చే పరిపూర్ణారోగ్యం యీనాటి స్త్రీలలో లోపించింది. విడువకుండా "అరుణ" వాడితే ప్రత్యేకంగా స్త్రీలకు ఏర్పడే గర్భ సంబంధమైన రుగ్మతలు అన్నీ తప్పకుండా అంతరిస్తవి. పరిపూర్ణారోగ్యం లభ్యమౌతుంది.

అరుణా

ఋతు సంబంధ దోషాలను అద్భుతంగా నివారించి, ప్రతి స్త్రీకి మాతృత్వ గౌరవాన్ని కలిగించగల ఉత్తమ రసాయనము

(అన్ని మందుషాపులలోను దొరకును)

ఆయుర్వేదాశ్రమము

79, గోపతినారాయణస్వామి చెట్టిరోడ్, త్యాగరాయనగర్, మద్రాసు.

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయూమెలిక్, 20 వత్సరాబ్దపుర్వప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది తారతమ్య గరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరము లేకుండ వత్తిడిని తగ్గించును

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద గోరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు అప్పా అండ్ కో, యస్ప్లనేడ్, మద్రాసు

అనేక విషయములగల ఉచిత క్యాటలాగునకు డయా మెలినుకు, పోస్టుబాక్సు నెం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.

ప్రతిఫలమును అమెరికా ఆశించుటలేదు

సహాయము పొందిన దేశములు ఆక్సిసు రాజ్యములతో పోరాడిన చాలును

రూజ్వెల్టుగారి విస్పష్టమగు ప్రకటన

వాషింగ్టను, జూన్ 26 —

అరువుకపులు చట్టము ప్రకారము అమెరికా సంయుక్తరాష్ట్రములు వివిధ దేశములకు విరివిగా ఆయుధసామగ్రిని ఆహార పదార్థములు సంపుచున్నది అరువు అను మాటను బట్టి వీటిక్రయమును తర్వాత ఈదేశములు అమెరికా సంయుక్తరాష్ట్రములకు చెల్లించవలసియుండునని అర్థమగుచున్నది కాని ఆవిధముగా అర్థముచేసికొనరాదని రూజ్వెల్టుగారు కాంగ్రెసుసభలకు పంపిన సందేశమును బట్టి విదితమగుచున్నది. ఈసందేశము అరువుకపులు సప్లయిలకు సంబంధించిన 5 వ నివేదికను గురించినది ఈ సందేశములో ఇట్లున్నది —

"మనమితర దేశములకు ఎంతసామగ్రి పంపితిమో లెక్కచూచి యుద్ధానంతరమాక్రయమొత్తమును ఆ దేశములనుండి వసూలు చేయదలచుచున్నామనుట పొరపాటు. మనము అట్లు తలచుటలేదు. మనము పంపిన సప్లయిలకు మన మాశించుచున్న ప్రతిఫల మొక్కటే ఈ సప్లయిలు పొందిన దేశములు జర్మను నాజీతత్వమును జపాను నిరంకుశత్వమును ప్రతిఘటించి నాశన మొనరించుటకు యావచ్ఛక్తి ధారపోయవలెను. ఇంతకన్న వేరే ప్రతిఫలమును ఆశించుటలేదు.

కాంగ్రెసు సభలు రూజ్వెల్టుగారి సందేశమును నివేదికను ఆమోదించుచో, ఈ సిద్ధాంతమును స్థిరపరచి నట్లగును.

వాల్టరు లిప్‌మానుగారి వ్యాఖ్యానం

సుప్రసిద్ధ వ్యాఖ్యాతయగు వాల్టర్ లిప్‌మెన్‌గారు దీనినిగురించి ఇట్లు వ్రాయుచున్నారు —

"అమెరికా సంయుక్త రాష్ట్రములు పంపుచున్న సరకులక్రయమును డబ్బుగూపముగా గాని, సరకుల రూపముగా గాని ఇతర మిత్రదేశములు యుద్ధానంతరము చెల్లించవలసిన అవసరములేదు. చైనీయులు రష్యనులు బ్రిటిషువారు పోలాండువారు నార్వేహాలెండు దేశీయులు ఆక్సిసుదేశముల బలమును ఎదుర్చుటకు తమ రక్షణధారపోయుచుండగా వారికిపంపిన ఆయుధసామగ్రి యొక్క క్రయమును తర్వాత తిరిగి చెల్లించవలసిన అప్పుగా పరిగణించుట భావ్యము కానేరదు

యుద్ధానంతరమగూడ అమెరికా సంయుక్త రాష్ట్రములు వివిధ దేశములకును సప్లయి లందజేయుచుండును యుద్ధమువల్ల నిరాధారులైన జనసముదాయపు బాధలను నివారించుటయు, ప్రపంచ వర్తకమును సరియైన పద్ధతులలో నడిపించుటయు, యుద్ధ పరిశ్రమలు యుద్ధ కార్యములనుమాని ఇతరవస్తువులు తయారుచేయునట్లు చేయుటయు, వివిధ దేశములు సైన్యములు తగ్గించుటకు వీలగు పరిస్థితులను కల్పించుటయు, అప్పుడు సహాయం చేయుటలో ఉద్దేశ్యములు"

ఖద్దరు ఉత్పత్తి

ఆహారపదార్థముల ఉత్పత్తికంటే ముఖ్యమైనది

'ఖాదీజగత్'లో మహాత్ముని వ్యాసం

వార్ధా, జూను 26.—

ఖాదీ జగతు అనే పేరుగల పత్రికను భారత చరకాసంఘంవారు ప్రకటిస్తూన్నారు "ఖద్దరు వుత్పత్తి" అనే శీర్షిక కింద మహాత్ముడు వ్రాసిన వ్యాసము దానిలో వెలడ్డది ఈ వ్యాసములో మహాత్ముడీలాగ వ్రాశాడు.

"దేశమందంతటా రైతులందరు పంటలన్నిటిని చాలా హెచ్చుగా పండించవలెనన్న ప్రచారము యిప్పుడు ఇండియాలో చాలా అధికముగా జరుగుతూ వుంది. ఇదియెంతముఖ్యమో ఖద్దరును అత్యధికముగా తయారుచేయుట కూడా అంతముఖ్యమే దేశములో ఖద్దరుబట్టలను ప్రజలిష్టపడినట్లు హెచ్చుగా తయారుచేయక పోయినట్లయితే ఇండియాలో యుద్ధము ప్రారంభమైన తరువాత పెక్కుకోట్ల మంది ప్రజలకు మానరక్షణమునకు ముఖ్యముగా కావలసిన బట్టలుకూడా లభించవు పంటలను హెచ్చుగా పండించకపోతే తిండి లేక అనేకకోట్లమంది చనిపోవలసి వస్తుంది యుద్ధములో చనిపోయేవారి సంఖ్య కంటె తిండిలేక చనిపోయేవారిసంఖ్యయే మిక్కిలి హెచ్చుగా వుంటుంది. యుద్ధంలో శత్రువులతో పోరాడి చనిపోయేవారిని దేశార్థత్యక్త జీవులు (మార్టిరు) అని అందరు ప్రశంసిస్తారు. వారు మరణమునకు సిద్ధపడే రణరంగములకు వెళతారు తిండిలేక చనిపోయినవారిని గురించి యెవరూ యేమీ చెప్పరు

కట్టుకోడానికి బట్టలులేకపోతే మనుష్యులు చనిపోరుగాని దిగంబరులుగా వుండడానికి యెవరూ వప్పుకోరు. యుద్ధము యింకా యీలాగే జరుగుతూ వుంటే బట్టల మిల్లువారు మిల్లులలో బట్టలను తయారుచేయుదరు. వాటిలో యుద్ధానికి కావలసిన పరికరాలనే నిర్మిస్తారు.

ప్రతిఇంటిలోను స్త్రీలు పురుషులుకూడ ప్రతిదినము రాట్టాలమీద నూలువడుకుతూ వుండవలెను. ఈ నూలుతో బట్టలను నేసే నేతవాటిఖరీదు చాలా తక్కువగా వుంటుంది పనివారికి కూలియిచ్చి వారిచేత నూలును వడికించి ఆనూలుతో బట్టలను నేయించినయడల దీని ఖరీదు హెచ్చుగానే వుంటుంది

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ

న్యూఢిల్లీ, జూను 25 —

అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ స్థాయిసంఘసమావేశం రాబోవు జూలై 16, [illegible] బొంబాయిలో జరుపటానికి అధ్యక్షుడు నిర్ణయించియున్నట్లు శ్రీ జే. యస్. సహానిగారు సమావేశకర్త ప్రకటిస్తున్నారు.

ఖాదీ విద్యాలయం

పట్టప్రధానసభ

పట్టభద్రులకు మహాత్ముని ఉద్బోధ

వార్ధా, జూన్ 26:—

నేడు వార్ధాలో ఖాదీ విద్యాలయ పట్టప్రధానసభ జరిగింది. ఆ సభలో ఉపన్యసిస్తూ గాంధిమహాత్ముడీలాగు చెప్పాడు —

"ఖాదీ విద్యాలయములో చేరి విద్యాభ్యాసమును తరిలీతును పొందగోరే వారికి వారు విద్యాభ్యాసము చేస్తున్నంత కాలము వారి జీవనానికి ముఖ్యముగా కావలసినంత ధనమును విద్యాలయమువారు సిద్ధారు వారు దేశసేవచేయడానికి అవకాశము కలుగుతుంది దీనితో తృప్తిపొందగలవారు దీనిలో చేరవచ్చును."

డక్కాలో హిందూముస్లిం కొట్లాట

577 మందిని అరెస్టుచేయుట

డక్కా, జూన్ 26:—

ఈసారి డక్కాలో మళ్లీ ముస్లిములకు హిందువులకు కొట్లాటలు ప్రారంభమైన తరువాత 577 మందిని అరెస్టుచేశారు. ఈ వారం మధ్యాహ్నము 12 గంటలవరకు కొట్లాటలు జరుగలేదు. నేడు చాలా విద్యాశాలలను విశ్వవిద్యాలయమును కూడా తెరిచారు. కేవలపోలీసు పేరేడునున్నా గుర్రపు బండాలున్ను జరగవు. (ఆ. ప్రె)

ఫార్వర్డుబ్లాకుపై ఆంక్ష

అధ్యక్షుడు రాయికరుగారి ప్రకటన

నాగపూరు, జూను 26:—

భారత ఫార్వర్డు బ్లాకు అధ్యక్షుడైన ఆర్. ఎస్. రాయికరుగారు నేడీ రీతిగా పత్రికా స్టేటుమెంటును వెలువరించారు.

"ఫార్వర్డు బ్లాకు ఆక్రమసంఘమని ప్రకటించుటకు ఇండియా దొరతనమువారు తెలిపిన కారణములు అద్భుత కల్పనలతో కూడి వున్నాయి వారొక్క నిదర్శనమును కూడా చూపించియుండలేదు గనక వారి సంశయములన్నీ కూడా నిరాధారములే అని నేను నిర్ణయముగా చెప్పగలను. దొరతనము వారు చేసిన యీపని ఫాసిస్టుల పద్ధతిలోనే చేయుతుంది గాని ప్రజాప్రభుత్వగారుల పద్ధతిలో చేరదు. ఫార్వర్డు బ్లాకుపుచేసిన వారెవరు యిందుకు దురాగ్రహమును చెందగూడదు. శక్తివంచనలేకుండా దేశసేవచేస్తూనే వుండవలెను.

జాతీయ యుద్ధముఖం

ముస్లింసమితిసభ్యులు చేరకూడదు

జిన్నాగారి నిర్ణయము

కలకత్తా, జూను 26 —

"ముస్లింలీగుకు చేరిన ముస్లిములు సేవలుప్రాంటు సంఘములలో చేరవచ్చునా?" అని బెంగాలు రాష్ట్రీయ ముస్లిములీగుకార్యదర్శి భారత ముస్లింలీగు అధ్యక్షుడు జిన్నాగారికి వ్రాశారు.

దానికి జిన్నాగారీలాగు జవాబు వ్రాశారు.

"మీకు నెల 16 వ తేదీని వ్రాసినవుత్తరం చేరింది సెంటరులోను రాష్ట్రాలలోను ప్రభుత్వముల అధికారములోను పరరును మనకు (ముస్లింలీగు) నిజమైన భాగమును యిప్పటికి కూడా బ్రిటను దొరతనమువారిచ్చియుండలేదు కనుక దొరతనమువారి పరిపాలనకింద వుండి వారి ఆజ్ఞలప్రకారము పనిచేయుటకు వారిదివరకు యేర్పరచినట్టిన్నీ యిటుపైని యేర్పరిచేటటువంటిన్నీ సంస్థలలోము స్లిములీగువారెవరూ చేరగూడదు. ఈలాగు చేరకపోవుట యుద్ధకార్యాలను ప్రతిఘటించుటయే అని అనడానికి వీల్లేదు దాని అవసరమిస్తాను కలుగదు. ఈ సంస్థలమీద మనకు పరిపాలనాధికారముండవలేను. మన నిర్ణయము ప్రకారమని పనిచేస్తూ వుండవలెను. ఆలాగు జరిగేదాకను ప్రజలు వీటిలో చేరగూడదు.

చీనాకు ఇండియా సహాయం

సర్దారుతో చీనాప్రతినిధి సంభాషణ

బొంబాయి, జూను 26:—

చీనా యిస్లామికు మిమను నాయకుడు ఉత్తమను వూగారు నేడు బొంబాయిలో సర్దారు వల్లభాయిపటేలుగారితోను భూలాభాయి దేశాయిగారితోను మాట్లాడారు. వూగారు పటేలుగారితో చాలాసేపు మాట్లాడారు. వారు చీనాపట్ల సంపూర్ణమైన సానుభూతి వున్నది. ఇండియాకు స్వాతంత్ర్యము లేదుగనక భారతీయులు చీనావారికి యిప్పుడు అధికమైన సహాయమును చేయజాలరు, అని పటేలుగారు చెప్పారనిన్నీ "ఇండియాలో సాంఘిక సమస్యలు మీరు వెంటనే పరిష్కరించ గోరుతాను అపుడు భారతీయుల యుద్ధంలో పనిచేయుటకు వీలవుతుంది. యుద్ధములో జయము కలిగిన తరువాత సంధిసభలో భారతదేశ ప్రతినిధులకు కూడా సమాన గౌరవస్థానము లభించవలెను అని వూగారు చెప్పారనిన్ని తెలిసింది. (యు. ప్రె)

పంజాబు మంత్రివర్గము

సిక్కునాయకునినియామకము

లాహోరు, జూన్ 26:—

నేడు ప్రభుత్వమువారీలాగుప్రకటించారు. పంజాబు మంత్రివర్గములో పశుమంత్రిగా వున్న సర్దారు దానుంబాగారి స్థానములో గవర్నరు సర్దారు బలదేవ సింగుగారిని అభివృద్ధి శాఖామంత్రిగా నియమించాడు. సింగుగారు నేడు సిమ్లాలో మంత్రిపదవిని స్వీకరించి ప్రమాణము చేశారు. ఇటీవల సింగుగారికి ప్రధానమంత్రికి జరిగిన వడంబడిక కిది ఫలితము. సింగుగారు యునైటెడు పంజాబుపార్టీ నాయకుడు. (ఆ. ప్రె.)

బొంబయిలో బియ్యము కంట్రోలు

బొంబాయి, జూన్ 25 —

బొంబాయి నగరమున టోకు వ్యాపారస్థులు కూడపెట్టిన బియ్యమునంతటిని బొంబాయి ప్రభుత్వం తనవశం చేసుకొంటూ దేశరక్షణ నిబంధనలక్రింద ఉత్తరవు గావించెను. టోకు వ్యాపారస్థులు బియ్యమును ప్రభుత్వంవారి అనుమతిలేనిది చిల్లరవర్తకులకు అమ్ముటగాని, లేక గిడ్డంగులనుండి పరకును తీసివేయుటగాని చేయకూడదని యీ ఉత్తరవు నిషేధిస్తున్నది. (ఆ. ప్రె)

కనెడియను నేనలు బ్రిటనుచేరుట

లండన్, జూన్ 25:—

కెనెడియను నేనలు గల మరొక కావలసురా ఎట్టి విశేషసంఘటనం లేకుండా అట్లాంటికను దాటి ఒక బ్రిటిషురేవు చేరినది.

లండన్, జూను 25 —

బొగ్గుగనుల యజమానులు యీవాళ లండనులో సమావేశమై బొగ్గుపనివారల వేతనాలను హెచ్చిస్తూ విచారణబోర్డు నివేదికగావించిన సూచనను అంగీకరించుటకు నిశ్చయించిరి.

ఈజిప్టు యుద్ధం

(1-వ పేజీ తరువాయి)

దరి, అలెగ్జాండ్రియాపై దాడి [illegible] అను సంగతి ఇంకను తేలియలేదు."

ప్రతిషు ప్రభుత్వం వారు [illegible] వృత్తాంతము: — "మధ్యధరాకాలువ [illegible] కొని మధ్య ప్రాచ్య [illegible] బ్రిటిషు బలమును తెల్లగ్రీకులు [illegible] శత్రువు ఎంతమందైనప్పటికి [illegible] బలియిచ్చుటకు సిద్ధముగానున్నట్లు కనుపించుచున్నది. కాబట్టి మధ్యధరాప్రాంతములో బ్రిటిషుసేనలు స్థిరపడకముందే మెర్సా మత్రూపై జర్మనులు దెబ్బకొట్టవచ్చును.

క్రీటు నుండి ఆకాశభటులను దింపవచ్చును

క్రీటునుండి విమానములమీద తీసికొని వచ్చి ఆకాశభటులబ్యాంకు మెర్సా మత్రూకు తూర్పున జర్మనులు పైనికులను దింపుటకు వీలుకలదు. ఇందుకుగాను క్రీటులో చాలా కాలమునుండి [illegible] ఏర్పాట్లు జరుగుచున్నవి.

మెర్సామత్రూకు పడమరనున్న ప్రదేశము కొండలమీదనుండి ఊరవడిగా ప్రవహించు వానినీటివల్ల ఏర్పడిన దారులపుల్లో నిండి యున్నది గనుక రక్షణకు అనుకూలముగానున్నదని లండను పైత్యుపత్రిక సంపాదకీయములో వ్రాసినది."

బ్రిటిషు ప్రకటన

రైలుమార్గము మీదుగా మెర్సామత్రూ వంకకు జర్మనులు దారితీయుచున్నట్లు బ్రిటిషు ప్రకటన వెలువడినది.

సప్లయినావల ముంపు

లిబియాలోని జర్మనులకు సప్లయిలు కొనిపోవు రెండు పెద్దనావలలో ఒకదానిని ఒక బ్రిటిషు జలాంతర్గామి ముంచినట్లును, ఒకదానిపై మరొక బ్రిటిషు జలాంతర్గామి టార్పిడోలు ప్రయోగించినట్లును బ్రిటిషు నౌకాదళ శాఖవారు ప్రకటించిరి. రెండవ సప్లయినావగూడ మునిగియే యుండును. మొదటిదానినిండ మందుగుండు సామగ్రి యుండెను.

సూయజ్జువై శత్రువిమానదాడి

కెయిరో, జూన్ 27:—

బ్రిటిషు విమానదళాధికారుల ప్రకటన:— "సూయజు కాలువలోని బ్రిటిషునావలపైనను, యుద్ధనావలపైనను బాంబులు వేయుటకు వచ్చిన ఒక శత్రువిమానమును బ్రిటిషువారు కూల్చివేసిరి.

బ్రిటిషు విమానదాడులు

మెర్సామెట్రూ వంకకు వచ్చుచున్న జర్మనుసేనలపై బ్రిటిషువిమానములును, దక్షిణాఫ్రికా విమానములును బాంబుల వర్షము కురిపించినవి. సిడిబరాని విమానాశ్రయములోని జర్మనువిమానములును, జర్మను సప్లయి మోటారు శకటముల పంక్తులును ఉగ్రమైన దాడులకు గురియయ్యెను.

బెన్‌ఘాజీ, బెన్‌ఘాజీకి దక్షిణమునన్నున్న రైలుమార్గము, గాంబటులోని శత్రు సప్లయి శకటములు సొఫాఫీలోని సైనికస్థావరములు నిన్న బాంబులవల్ల విశేషనష్టమునకులోనైనవి.

టోబ్రూకువై బాంబులు

నిన్నరాత్రి లిబరేటరు బాంబరు విమానములు టోబ్రూకురేవుపైనను, నెలింగ్టనుబాంబరు విమానములు పట్టణ ప్రదేశముమీదను లేమదృష్టిని కేంద్రీకరించెను. ఎంతనష్టముకలిగినదో వివరములు తెలియుటలేదు.

4 బ్రిటిషు విమానములు తిరిగి రాలేదు.

టోబ్రూకునేనాని యుద్ధఖైదీ

టోబ్రూకులో బ్రిటిషువారు నేనలకు నాయకులు గానుండిన క్లాపర్‌గారు జర్మనులకు ఖైదీగాపట్టుబడి యుండుదురు.

మాల్టావై శత్రువిమానములు

మాల్టాపైన బుధవారంనాడు రెండుమార్లు శత్రువిమానము దాడిగావించుటకు ప్రయత్నించెను. 3 శత్రు విమానములు కూలినవి.

విచీ నావలు జర్మనీవశమైనవా?

లండను, జూన్ 27: —

10 లక్షల టన్నుల విచీ [illegible] జర్మనులవశ మొనరింపబడెనా అను ప్రశ్నకు పార్లమెంటు కామన్సుసభలో [illegible] కార్యదర్శి డింగిల్ ఫుట్‌గారిట్లు చెప్పిరి:— [illegible] (ఫ్రెంచివారలను) [illegible] జర్మనీ [illegible] తెలిసెనా కాని, [illegible] తెలియలేదు. జపానుకు ఫ్రెంచివారలు [illegible] పరుపబడుటను నుండి [illegible] చారము తెలియలేదు."

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

"ఆలస్యం అమృతం విషం"

ఆరోగ్య విషయంలో గూడ అంతే. ఒక వ్యాధిని నిర్మూలము చేయుటకు సకాలములో చర్యతీసుకొనుచో, అది దీర్ఘ సంకటమునుండిమిమ్ములకాపాడును

ఆతంక నిగ్రహ మాత్రలు

అవి మానవుని పుంస్త్వహీనత, ధాతుపుష్టి లోపము, స్వప్నస్ఖలనములు, తలదిమ్ము, నుండె నీరసము, మలబద్ధము మొదలైన వాటిని నయముచేయును.

మీరు పై వాటిలో దేనివలన గాని బాధపడుచుండిరా? అవి ఆతంకనిగ్రహ మాత్రలతో పోవును.

32 మాత్రల టిన్ను రు.1 /- వివరములకు మా ఆరోగ్యమాత్రము చదువుడు. ఉచితముగా పంపబడును.

ఆతంకనిగ్రహ ఫార్మసీ

26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజంట్లు — శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ.

ప్రకటన

ది 1942 జూన్ 24-వ తేదీ లగాయితు, మద్రాసులో 218, చైనాబజారు రోడ్డువందు మా వ్యాపారమును తిరిగి ప్రారంభించియున్నామని ప్రజలకును, మా అభిమానులకును తెలియపరచుటకు సంతసించుచున్నాము.

పసుమర్తి కన్నయ్యశెట్టి అండ్ సన్,

జూయలర్సు, డైమండ్ మర్చంట్సు అండ్ సిల్వర్ స్మిత్సు,

"జూయలరీ మాన్షన్"

218, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

టెలిగ్రాములు: "GOLDWORKS." ఫోను 4025.

రు 10,000 ల విలువగల గడియారములు ఉచితం

ప్రతి బుడ్డితోను ఒక ఫాన్సీ మ్యూట్ రిస్టువాచి, ఒకతులం కెమికల్ బంగారము ఉచితము. ప్రఖ్యాతిగాంచిన మా ఔషధము కలాతేల్ (రిజిస్టర్డు) వాడినవో తెల్లవెంద్రుకలు నల్లబడును. అవి యెల్లపుడు నల్లగానే యుండును. మెదడునకు బలముగిచ్చుటకు, మంచి దృష్టిని తిరిగి చేకూర్చుటకు పూజ్యపీయులగు స్వామీజీచే యిది ప్రసాదింపబడినది.

ఈ ఔషధమును వ్యాప్తిపరచుటకు ఒక ఫాన్సీ మ్యూట్ రిస్టువాచ్ ఒక తులం కెమికల్ బంగారము దీనితోపాటు ఉచితము. ఈ బంగారము ఒరపిడిరాతిపై బంగారమువలె మండును. అసలు బంగారమువలె కరిగించవచ్చును.

మరా:—యీ వస్తువులు వచ్చునిచో ప్రార్థి వెల వాపసు. ఒకేపర్యాయము 3 బుడ్లు కొనువారికి మూడు ఫాన్సీ మ్యూట్ రిస్టువాచీలు, మూడుతులముల కెమికల్ బంగారము, పోస్టేజి ఉచితము. 3 బుడ్లు వెల రు. 5/- ఒక్కబుడ్డి రు. 1-15/ పోస్టేజి వేరు. 8(2-94)

KAILASHPATI AUSHDHALAYA (A. Pt. M.) Ravi Road, Lahore

టెలిఫోను: 22320 స్థాపితము 1932 టెలిగ్రాములు "NANDTALI"

ఆర్. బ్యాంకీలాల్ అండ్ కో.

కమీషన్ ఏజంట్లు,

37, మార్వాడి బజారు, బొంబాయి.

ది ఈస్టిండియా కాటన్ అసోసియేషన్ లిమిటెడ్.

ది మార్వాడి ఛేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్.

ది బాంబే బులియన్ ఎక్ఛేంజి లిమిటెడ్.

ది బాంబే గ్రెయిన్ అండ్ సీడ్సు అసోసియేషన్ లిమిటెడ్‌లో సభ్యులు.

నేయు ప్రత్తి, అలిసెత్తులు, బంగారు, గోధుమలు, పెండ, వేరుశెనగ, ప్రత్తిగింజలు, ఆముదాలు వగైరాల రెడీ అండ్ ఫర్వార్డు వ్యాపారము చేయుదుము వ్యాపారవర్తకులకు మార్కెటుసలహాకు వ్రాసి తెలిసికొనుడు.

ప్రకటన

మా వద్ద రంగూను కమలములున్ను, వర్గసారయెలుపు కమలములున్ను, సిద్ధముగా యున్నవి. ఉన్నటులుండి దళము ధర దినదినమునకు అధికమగుచుండుటవలన, కమలముల ధర హెచ్చైనదిగాన ఆర్డర్లు అన్నియు మాకు తమ ఉత్తరములు వచ్చిన రోజున నుండు బజారు ధరల ప్రకారము సరుకులు V. P. మూలముగా పంపబడును.

ఎస్. జె. సుబ్రమణ్యంశెట్టి, సరకులవర్తకులు తిరుచినాపల్లి.

ప్రశస్తమైనవి సత్ఫలమైనవి

ఆయుర్వేదౌషధములు ఎచ్చట లభించును?

ఆర్థరసాయనశాలముత్తాలు

పాకిస్థాన్ ప్రమాదం

ప్రొ॥ దేశపాండే ప్రసంగం

చెన్నపురి, జూన్ 26 —

శ్రీ యు. రామప్పగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం రత్నజేహాలులో జరిగిన సభలో ప్రొ॥ దేశపాండేగారు పాకిస్థాన్ ప్రమాదమును గూర్చి ఇటుల చెప్పిరి:—ప్రత్యేక నియోజక వర్గము సృష్టియందే పాకిస్థాన్ విషబీజము లు నాటబడినవి. కాంగ్రెసు లక్నో ప్యాక్టు నాటినుండి ముస్లింలకోసం కలుమితిమీరుచువచ్చినవి ఆలు ఒకటొద్దుకు చేరినది. శ్రీ సి. రాజగోపాలాచారి ముస్లింల తృప్తిపరచుటకు పాకిస్థాన్ నివ్వవలె నని చున్నారు. ఉత్తర హిందూస్థానమంతయూ ఇందులకు నిష్ప్రయోజనమైపోయినది. పాలస్థీయునువిభజనను నాడు ప్రతిఘటించిన ఆ రాజాజీయే నేడు ఈ పిచ్చిప్లానును ఆమోదించమనుచున్నాడు. పాకిస్థాన్ తో గూడా మనారిటీ సమస్య పరిష్కృతమగును. సింధులో పాకిస్థాన్ మచ్చుకు మాచుచున్నాము. సరిహద్దు రాష్ట్రంలో హిందువులకు రక్షణ లేకపోవుటవల్ల లక్ష హిందువులు సంయుక్త రాష్ట్రముల చేరిరి

హైదరాబాదు సంస్థానములో హిందువులపై నిర్బంధవిధాన మములుపరుపబడినపుడు ఆ వార్తలుగూడా ప్రచురించ రాదని ఈ రాజాజీ హుకుం జారీచేసెను. హిందూమహాసభ ఎట్టి అంతర్యుద్ధములకు వెరచునదిగాదు. దేశమును రెండుగచేసినచో యుద్ధగతి ఏమైనను హిందూమహాసభ సరకుగొనదు. హిందూమహాసభ దేశవిభజన నెదిర్చితీరును.

ప్రకటన

ది 1942 జూన్ 24-వ తేదీ లగాయితు, మద్రాసులో 218, చైనాబజారు రోడ్డువందు మా వ్యాపారమును తిరిగి ప్రారంభించియున్నామని ప్రజలకును, మా అభిమానులకును తెలియపరచుటకు సంతసించుచున్నాము.

పసుమర్తి కన్నయ్యశెట్టి అండ్ సన్,

జూయలర్సు, డైమండ్ మర్చంట్సు అండ్ సిల్వర్ స్మిత్సు,

"జూయలరీ మాన్షన్"

218, చైనాబజారు రోడ్డు, మద్రాసు.

టెలిగ్రాములు: "GOLDWORKS." ఫోను 4025.

రు 10,000 ల విలువగల గడియారములు ఉచితం

ప్రతి బుడ్డితోను ఒక ఫాన్సీ మ్యూట్ రిస్టువాచి, ఒకతులం కెమికల్ బంగారము ఉచితము. ప్రఖ్యాతిగాంచిన మా ఔషధము కలాతేల్ (రిజిస్టర్డు) వాడినవో తెల్లవెంద్రుకలు నల్లబడును. అవి యెల్లపుడు నల్లగానే యుండును. మెదడునకు బలముగిచ్చుటకు, మంచి దృష్టిని తిరిగి చేకూర్చుటకు పూజ్యపీయులగు స్వామీజీచే యిది ప్రసాదింపబడినది.

ఈ ఔషధమును వ్యాప్తిపరచుటకు ఒక ఫాన్సీ మ్యూట్ రిస్టువాచ్ ఒక తులం కెమికల్ బంగారము దీనితోపాటు ఉచితము. ఈ బంగారము ఒరపిడిరాతిపై బంగారమువలె మండును. అసలు బంగారమువలె కరిగించవచ్చును.

మరా:—యీ వస్తువులు వచ్చునిచో ప్రార్థి వెల వాపసు. ఒకేపర్యాయము 3 బుడ్లు కొనువారికి మూడు ఫాన్సీ మ్యూట్ రిస్టువాచీలు, మూడుతులముల కెమికల్ బంగారము, పోస్టేజి ఉచితము. 3 బుడ్లు వెల రు. 5/- ఒక్కబుడ్డి రు. 1-15/ పోస్టేజి వేరు. 8(2-94)

KAILASHPATI AUSHDHALAYA (A. Pt. M.) Ravi Road, Lahore

టెలిఫోను: 22320 స్థాపితము 1932 టెలిగ్రాములు "NANDTALI"

ఆర్. బ్యాంకీలాల్ అండ్ కో.

కమీషన్ ఏజంట్లు,

37, మార్వాడి బజారు, బొంబాయి.

ది ఈస్టిండియా కాటన్ అసోసియేషన్ లిమిటెడ్.

ది మార్వాడి ఛేంబర్ ఆఫ్ కామర్సు లిమిటెడ్.

ది బాంబే బులియన్ ఎక్ఛేంజి లిమిటెడ్.

ది బాంబే గ్రెయిన్ అండ్ సీడ్సు అసోసియేషన్ లిమిటెడ్‌లో సభ్యులు.

నేయు ప్రత్తి, అలిసెత్తులు, బంగారు, గోధుమలు, పెండ, వేరుశెనగ, ప్రత్తిగింజలు, ఆముదాలు వగైరాల రెడీ అండ్ ఫర్వార్డు వ్యాపారము చేయుదుము వ్యాపారవర్తకులకు మార్కెటుసలహాకు వ్రాసి తెలిసికొనుడు.

ప్రకటన

మా వద్ద రంగూను కమలములున్ను, వర్గసారయెలుపు కమలములున్ను, సిద్ధముగా యున్నవి. ఉన్నటులుండి దళము ధర దినదినమునకు అధికమగుచుండుటవలన, కమలముల ధర హెచ్చైనదిగాన ఆర్డర్లు అన్నియు మాకు తమ ఉత్తరములు వచ్చిన రోజున నుండు బజారు ధరల ప్రకారము సరుకులు V. P. మూలముగా పంపబడును.

ఎస్. జె. సుబ్రమణ్యంశెట్టి, సరకులవర్తకులు తిరుచినాపల్లి.

ప్రశస్తమైనవి సత్ఫలమైనవి

ఆయుర్వేదౌషధములు ఎచ్చట లభించును?

ఆర్థరసాయనశాలముత్తాలు

ఆది-ఆంధ్ర పట్టభద్రులకు గజెటు ఉద్యోగులు

స్థానికసంస్థలలో నిమ్నజాతి ప్రతినిధులకు గౌరవస్థానాలు

ఆంధ్రరాష్ట్ర ఆది-ఆంధ్రమహాసభ తీర్మానాలు

(స్వకీయ విలేఖరి)

తెనాలి, జూన్ 25 —

పదునొకండవ ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్ర మహాసభ 24-6-42 తేదీ వుదయం తెనాలి సత్యనారాయణ టాకీసుహాలులో బల్లారి వాస్తవ్యులు శ్రీ డి గోవిందదాసు, ఎం ఎల్ ఏ గారి అధ్యక్షతను జయప్రదముగా జరిగినది. వివిధజిల్లాలనుండి ప్రతినిధులు పలువురు వచ్చిరి.

వచ్చినవారిలో ప్రముఖులు బి యస్ మూర్తి ఎం ఎల్ ఏ మాజీపార్లమెంటరీ కార్యదర్శి వేముల కూర్మయ్య, ఎం ఎల్ ఏ కొట్టుముక్కల వెంకన్న ఎం. ఎల్ ఏ ఎస్ నాగప్ప ఎం. ఎల్ ఏ కమతం షణ్ముఖం ఎం. ఎల్ ఏ. పాముల నరసింహారావుగారు నేదేడుపల్లి జగన్నాథంభాగవతార్ కల్లూరి సూర్యనారాయణ బి ఏ కోవర్టేటివ్ సబ్‌రిజిస్ట్రార్లు.

ఆహ్వానసంఘస్థులు శ్రీ మంగళగిరి పరవస్తుదాసుగారు ప్రతినిధులకు ప్రేక్షకులకు స్వాగత మొసంగిరి బి ఎస్ మూర్తి గారి పద్యములతోను కమతం షణ్ముఖం గారి దైవప్రార్థనతో సభ ప్రారంభమైనది

ప్రారంభోపన్యాసము

శ్రీ వేములకూర్మయ్య ఎం. ఎల్ ఏ గారు సభను ప్రారంభించుచు ఈసంఘమువారు చిరకాలమునుండి అగ్రజాతులవారిచే అణగద్రొక్కబడి హీనముగా చూడబడిరనియు అయిననుమనస్వామిగూడా దేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము కొరకు పనుడియమని చాటిరనియు, ప్రజాపరిపాలనతో స్త్రీలకు పురుషులకు వోటింగుహక్కు వుండాలనియు ధనికత్వము నసించాలనియు చెప్పిరి

అధ్యక్షోపన్యాసము

పిమ్మట శ్రీ గోవిందదాసుగారు అధ్యక్షత వహించి ఇట్లు చెప్పిరి —

సోదర, సోదరీమణులారా!

దేశనాయకులభోరణి పలువిధములుగ నున్నది. ఈ పరిస్థితియందు మనకర్తవ్యమేమి? మన మాతృభూమియగు హిందూదేశమునకు యెట్టి ఆపదవచ్చినను ఆమె పుత్రులందఱును జాతి, మత విభేదములను మఱచి దానిని తొలగించుటకై పాటుబడుట ముఖ్య కర్తవ్యముగా నున్నది

ఐకమత్యము

హిందూదేశమం దంతటను ఐకమత్యమను ఘటింపవలెనన్న, భిన్నభిన్న మతములలో ఐకమత్యమును కలుగజేయవలెను ఆది ఆంధ్రులలోని ఆంతరంగిక విభేదములను తొలగించి ఐకమత్యమును పెంపొందించుట మన విధి మాలలు, మాదిగలు—అని వేరువేరు పేరులుగా నుండు తెగలన్నిటిని చేర్చి ఒక సంఘముగా కూర్చి సంఘబలమును ఇనుమడింపజేయుటకు కృషి చేయవలెను. ఈ విషయమై ఈ మహాసభవారు ఉచితరీతిని సలహాలు నొసంగగలరని నా విన్నపము

కాంగ్రెసుపట్ల కృతజ్ఞత

మనకొఱకై పాటుపడు సంస్థలన్నింటికి మనము కడుంగడు కృతజ్ఞులమై యుండవలెను. కాంగ్రెసు మహాసభయొక్క ఆశయములలో మనలను బలపఱచుట ముఖ్యమైనది. శ్రీ మహాత్మాగాంధీగారు దిని స్థాపనాచార్యులు ఈ కృషిని కాంగ్రెసువారిచే చేయబడవలసిన కార్యములు చాలయున్నవి చాలమందికి కాంగ్రెసు మహాసభయందు విశ్వాసమున్నను మనవిషయములో అధికమగు సానుభూతి చూపుటయందు ఉత్సాహము గనబఱచుటలేదు ఈ లోపము సవరింపబడదగినది మహాత్మాగాంధీగారు స్థాపించిన హరిజన సేవకసంఘము ఉన్నతాశయములతో అన్ని ప్రాంతములందును పని చేయుచుండుట చాల శ్లాఘనీయమైనది. ఈ సంఘము చేయుచున్న సేవ మనకందఱికిని తెలిసినదే ఈ సంఘము ఇంకను ఎక్కువ ప్రచార మువర్చి ఎక్కువ ఆదిఆంధ్రులను సంఘసభ్యులుగా జేర్చి సంఘమునకు అధిక బలమును చేకూర్చవలయును అని నాకుక్కజ్ఞప్తి

ప్రభుత్వపు లేబరు డిపార్టుమెంటు

ప్రభుత్వంవారు లేబరు డిపార్టుమెంటును [illegible] చేయుచున్నారు [illegible] విద్యార్థివృద్ధి [illegible] ఎనిమిదిలక్షల [illegible] ఖర్చు పెట్టుచున్నారు.

కాని పై మొత్తములో సగము ఈ డిపార్టుమెంటు ఉద్యోగస్థుల వేతనములకే వ్యయమగుచున్నది ఈ వ్యయమును తగ్గించి దిక్కుమాలిన బావులను త్రవ్వించి, ప్రతి జిల్లాయందును విద్యార్థివసతిగృహములను ప్రభుత్వమువారె యేర్పరచుట సమంజసమైనది

ముఖ్యముగా ఈ మహాసభయందు చర్చించు నిమిత్తము ప్రభుత్వమునందు మనకు తగినంతఅధికారముండవలయనియు, మనవారిచే నడుపబడు సంఘములను గూర్చియు, సాంఘికముగా మనకు పనులను తొలగించుటకును, ఆర్థికముగా మనస్థితి బాగుపడుటనుగూర్చియు, విద్య, ఉద్యోగములను వృద్ధిపఱచు విధానములను గూర్చియు చర్చించవలెనని తలంచుచున్నాను

మీ అందఱి సహాయమువలన ఈ మహాసభ ఆంధ్రరాష్ట్రములో నున్న ఆది-ఆంధ్రులకు తగిన నిర్మాణకార్యక్రమ మొకటానిని దృఢపఱచి ఆచరణలో నుంచుటకై పాటుపడవలెనని నా నమ్మకము

బి. యస్. మూర్తి ఎం. ఎల్ ఏ.

తరువాత మాజీ పార్లమెంటరీ కార్యదర్శి బి. యస్. మూర్తిగారు ఈ క్రిందివిధముగా మాట్లాడిరి

మన జాతి యాచించి మిజాతి గాదు బోట్లాడితేగాని మనకు నాకుక్కరాదు. ప్రతి గ్రామమునను సంఘములు స్థాపింపవలయును మన జాలిలో కూలితనం పాలేరుతనం నశించాలి అస్పృశ్యతాని యాగ్రహ నం కావాలి. స్వాతంత్ర్యోద్యమం పాటుపడాలి యుద్ధము మూలమున కాటకములు రానున్నవి మన సంఘమువారు శాంతిసైనికులుగా చేరి శాంతి కాపాడాలి జిల్లా తాలూకా గ్రామసంఘములు స్థాపించాలని నుడివిరి.

తరువాత గూరూరు రామచంద్రుడ, గూతలపాటి జోసెఫ్‌గార్లు సంఘావశ్యకతను గురించి మాట్లాడిరి

తీర్మానములు

పిదప ఈ క్రింది తీర్మానములు గావింపబడెను.

ప్రస్తుతము అమలులో నున్న బి. సి. ప్రకారం ఆది ఆంధ్రులలో నున్న పట్టీ నేద్రుల కందరికి గజెటెడ్ ఉద్యోగములను యిచ్చి చట్టవలెననియు, ప్రభుత్వం వారిచే నడుపబడుచున్న అన్ని పరిశీలనా గృహములలోను కాలేజీ విద్యార్థులకు ప్రభుత్వమునిచ్చి మిగిలియున్న స్థానములను హైస్కూలు విద్యార్థులకు యిచ్చునట్లు పుత్తరువులు చేయవలెననియు ప్రతి జిల్లా బోర్డులనిసిగాపాలిలోను హరిజనులకుకూ అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులు మదరాసు కార్పొరేషన్ వారివలె టరములప్రకారం యివ్వవలెననియు, ట్రేడ్‌యూనియన్ ఆక్టుక్రింద రిజిస్టరుకాబడే నేటివరకు అమలునందున్న పంచ్రరాష్ట్ర అగ్రికల్చర్ లేబరుయూనియనుకు మన ఆంధ్ర నాయకులందరు తోడ్పడవలెననియు, వుద్యోగములు విద్యార్థివేతనములు బంజరుభూములు వసతిగృహములు మొదలుగువాటిలో తీర్మానములు గావింపబడెను ఆంధ్రహరిజనులకు జరుగుచున్న అన్యాయములనుగురించి మెమొరాండమును ప్రభుత్వంవారి కొరకు వుపసంఘమును నియమించుచు ప్రతి జిల్లాబోర్డులోను కొన్ని వుద్యోగములను నిమ్నజాతీయుల కొరకు కేటాయించవలెననియు తీర్మానములు గావించిరి

నూతన కార్యవర్గము

ఈక్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడిరి.—

అధ్యక్షులు శ్రీ డి గోవిందదాసు ఎం ఎల్. ఏ., ఉపాధ్యక్షులు శ్రీ రాయుడు గంగయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ నాగప్ప ఎం. ఎల్ ఏ., సంయుక్తకార్యదర్శి, శ్రీ మంగళగిరి పరవస్తుదాసు (యక్సు కోవాపరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులు), కోశాధికారి శ్రీ కొట్టిముక్కల వెంకన్న ఎం. ఎల్. ఏ గార్లు.

కంట్రాక్టులను నిమ్నజాతులవారికే ఇవ్వవలెను

గుంటూరుజిల్లా ఆది ఆంధ్రమహాసభ తీర్మానాలు

తెనాలి, జూన్ 25 —

పదునొకండవ గుంటూరుజిల్లా ఆది ఆంధ్ర మహాసభ 24-6-42వ తేదీన తెనాలి మునిసిపల్ కౌన్సిలుహాలులో శ్రీ ఆళ్ల చలమదాసుగారి అధ్యక్షతను జరిగినది శ్రీ కొట్టిముక్కల వెంకన్న ఎం ఎల్. ఏ. గారు సభను ప్రారంభించిరి సంఘావశ్యకతను గురించి అధ్యక్షులు ప్రారంభకులు విపులముగా మాట్లాడిరి. ఈక్రింది తీర్మానములు గావింపబడెను

తీర్మానములు

గుంటూరుజిల్లాబోర్డు హైస్కూలులో చదువుచున్న హరిజన విద్యార్థునకు మామూలుగా ఉచితవిద్య నిప్పింపవలె ననియు, జిల్లాలోనున్న పబ్లికు వర్కు కంట్రాక్టులన్నియు నిమ్నజాతీయ కంట్రాక్టులకే యిప్పింపవలె ననియు, హరిజనులకు ప్రత్యేకముగా బోర్డు హోములు నడుపుట సమంజసముగాదు గాన మనుష్యవసతి, భోజన గృహములుగా మార్చవలె ననియు, గుంటూరులోనున్న శ్రీకృష్ణాశ్రమములో ఆశ్రమనిర్వహణాసంఘములో ఒక హరిజననాయకుని నియమించుట ముఖ్యాన్యాయమనియు తీర్మానించిరి.

కార్యవర్గం

ఈ క్రిందివారు నూతన కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొనబడిరి

అధ్యక్షులు కొమరాబత్తుని నాగభూషణం [యక్సు గుంటూరుజిల్లాబోర్డు సభ్యులు], ఉపాధ్యక్షులు నూతక్కి వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శి ఆళ్ళ చలమదాసు, సంయుక్తకార్యదర్శులు మాదాసు నాగయ్య. కొల్లూరి జియ్యరుదాసు, కోశాధికారి పుంగళగిరి పరవస్తుదాసు గార్లు (స్వ వి)

బెజవాడలో ఇండ్లసోదాలు

బెజవాడ, జూన్ 25 —

బెజవాడలో ఈమని రాజరత్నశర్మ, పిడికిటి రామకోటయ్య, పి వి ఆర్ ఎస్తా, జి. సత్యనారాయణగార్ల ఇళ్లను బెజవాడ పోలీసువారు సర్చిచేసిరి సత్యనారాయణగారి ఇంట్లో 9 పుస్తకములున్న, రాజరత్నశర్మగారి యింట్లోనుంచి కొన్ని కాగితములు పోలీసువారు పట్టుకుపోయిరని తెలిసినది

ఆకుసూరునందు కాకాని వెంకటరత్నంగారి ఇంటియందు, ముదునూరునందు అన్నెపంజయ్యగారి ఇంటియందు సర్చీలు జరిగెనన్ని కాగితములు పోలీసులు తీసుకుపోయిరని తెలియుచున్నది. మిగతావారి ఇళ్లయందు ఏమీ దొరకలేదు. (స్వ. వి)

తిరువూరులో సోదాలు

తిరువూరు, జూన్ 25 —

ఈనెల 24 వ తేదీన తాలూకా రైతు సంఘం అధ్యక్షులు శ్రీ మురుకుండ్ల వంకబప్పయ్యగారిఇల్లు డిఫెన్సు ఆర్డినెన్సు ప్రకారం పోలీసువారిచే సోదాచేయబడెను నిషేధ పత్రము లేమీ దొరికియుండలేదు.

(స్వ వి.)

వుయ్యూరు మిల్లుడైరక్టరేట సోదా

డిప్యూటి రిజిష్ట్రారుగారి నిర్ణయం

బెజవాడ, జూన్ 25 —

వుయ్యూరు పంచదార ఫ్యాక్టరి డైరక్టరులలో ఒకరగు వల్లభనేని వెంకటకృష్ణయ్యగారు ఎదరు కంపెనీమీద వచ్చిన దావాలో నాదులతరపున పనిచేసెనని కంపెనివారలు బాడిగారు వెంకటకృష్ణయ్యగారిని డైరక్టరు బోర్డునుండి తొలగించుమా తీర్మానము గావించిరి

అందుమీద వేంకటకృష్ణయ్యగారు సిఎస్టమెంటు అధికారికి ఈ విషయము తెలిపిరి వెంకటకృష్ణయ్యగారు పరసనల్ సెక్యూరిటి వున్నవారు గనుక రూలులప్రకారం వారిని డైరక్టరు పదవినుండి తొలగించుటకు వీలవలు బాడికి అధికారములేదనికోఆపరేటివు డెప్యూటి రిజిష్ట్రారుగారు తీర్పు చెప్పిరని తెలియుచున్నది. (స్వ. వి)

బెజవాడలో సినిమా సారస్వత సమాజము

బెజవాడ, జూన్ 25 —

శ్రీపసుమర్తి యజ్ఞనారాయణ శాస్త్రిగారిచే స్థాపింపబడిన సినిమా సారస్వత సమాజము మొక్క ప్రారంభోత్సవము శ్రీ అజ్జాకృష్ణారావు నాయుడిగారిచే జరుపబడెను ఆంధ్ర శ్రీ అవుపల్లి నాగాయనారావు పంతులుగారు అధ్యక్షతవహించిరి. అందు బసవరాజు వెంకటసుబ్బారావుగారు, యజ్ఞనారాయణ శాస్త్రిగారలు సారస్వతమును గురించియు, సినిమా అభివృద్ధిని గురించియు వుపన్యసించిరి (స్వ వి)

నేలకూలినవృక్షం మరల పాతుకొనిపోవుట

నారాయణవరంలో విచిత్రసంఘటనము

నారాయణవరం, జూన్ 24 —

చిత్తూరుజిల్లా నారాయణవరం గ్రామంలో సాలెవీధిచేరువ నున్న ఒక తోటలో గత వారములో కలిగిన గాలివానల సందర్భమున ఒక పెద్ద మఱ్ఱివృక్షము నేలగూలెను ఆ వృక్షమును ముక్కలుచేయుటకు ఒక వ్యాపారి ఖరీదుకుతీసి దాని కొప్పపూడలను, కొమ్మలను నరుకుటకు పని ప్రారంభించెను కాని ఆ వృక్షము 18 వ తేది రాత్రి తన యథాస్థానములో వేళ్లతోసహా పాతుకొని పోయెను ఆ గ్రామస్థులు ఆ రోజు మొదలు ఆ వృక్షమునకు పూజలు, పొంగళ్లు మొదలైనవి చేయుచున్నారు. చుట్టు గ్రామాదుల నుంచి వందలాదిప్రజలు వచ్చి ఈ విచిత్ర సంఘటనను చూచి పోవుచున్నారు

(బ. వి.)

కాకినాడలో రష్యా విజయోత్సవం

కాకినాడ, జూన్ 22:—

రాడికల్ డెమొక్రాటిక్ పార్టివారి ఆధ్వర్యమున రష్యావిజయోత్సవం నేటి సాయంకాలము జయప్రదంగా జరుపబడెను సాయంకాలము నాల్గుగంటలకు రేచర్ల పేటలో బ్రహ్మాండమైన కార్మిక ఉత్సవము జరుపబడెను.

గంటస్తంభమువద్ద బహిరంగసభ జరిగెను శ్రీ యం. వి. శాస్త్రిగారు సభకధ్యక్షత వహించిరి. పలువురు రష్యావిజయ సానుభూతి ప్రకటిస్తూ ఉపన్యసించిరి.

కోవెలకుంట్ల తాలూకా ఫాసిస్టు వ్యతిరేకమహాసభ

జూన్ 21:—కోవెలకుంట్ల తాలూకా ఫాసిస్టు వ్యతిరేకమహాసభ ఈనెల 20 వ తేదీన చాకరజూపేట గ్రామంలో శ్రీ పడుతల రంగారెడ్డిగారి అధ్యక్షతను జరుగెను. కె. రామలింగారెడ్డిగారు పతాకమును నడపచేసిరి. శ్రీ సి. పుల్లారెడ్డిగారు సభను ప్రారంభించిరి. (స్వ వి.)

కోవెలకుంట్ల తాలూకా కాంగ్రెసు సంఘం

జూన్ 19.—కోవెలకుంట్ల తాలూకా కాంగ్రెసు సంఘము 18 వ తేదీన శ్రీ కె అంకిరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనది ఆ సభయందు శ్రీ పడ్డెపూరి నారాయణస్వామి చౌదరిగారు అధ్యక్షులుగను, శ్రీ బి అంకిరెడ్డిగారు కార్యదర్శిగను, కె అంకిరెడ్డి యస్. పద్మనాభరావు, భైరవశర్మ, ఆవ్వపొండ సుబ్బయ్య, జె. శివయ్యగారలు కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవముగా నెన్నుకొనబడిరి. (స్వ. వి)

ఆంధ్రరాష్ట్ర స్వరాజ్యపక్ష కార్యవర్గ సమావేశం

గుంటూరు, జూన్ 24.—

నిన్నటి దినము బాపట్లలో శ్రీ గుమ్మెడల కుబ్బారావుగారి అధ్యక్షతక్రింద, ఆంధ్రరాష్ట్ర స్వరాజ్యపక్షసభ కార్యసంఘ సమావేశము జరిగినది.

శ్రీ రాఘవేంద్రరావుగారి మరణమునకు విచారం తెలుపుచు, భారతశాసనసభ కాంగ్రెసు పార్టీ పాడిగించినందులకు అసమ్మతి తెలుపుచు, నిర్బంధవిదానాన్ని ఖండించుచు తీర్మానములు గావింపబడెను.

జూలైనెలలో గుంటూరుజిల్లాలో ఆంధ్రరాష్ట్ర స్వరాజ్యపక్షమహాసభ జరుపుటకు తీర్మానించుచూ, ఒక వుపసంఘమును నియమించిరి (బ. వి

బళ్లారిజిల్లా లంబాడీలసభ

బళ్లారి జూన్ 25 —

ఈనెల 23 వ తేదీ కుక్లిగి తాలూకా చిక్కిగోనహళ్లిలో లంబాడీవాండ్లు సభ జరిగెను. యస్. వి. చెట్టిగారు అధ్యక్షత వహించిరి.

లంబాడీ పెరినాయక్ స్వాగతోపన్యాసమిచ్చుచు, లంబాడీల చెడు అలవాట్లను నిందించెను. టి బి. శేషవరావు, కె ఆర్ గుప్త, ఇన్‌స్పెక్టరు నరసింహులుగార్లుపన్యసించిరి.

మంచి నడవడిక కలిగిన లంబాడివాండ్లను క్రిమినలు ట్రైబ్సుపట్టికలోనుంచి తొలగింపవలెననియు, లంబాడీబాలుర కుచితవిద్యను, పనులను ప్రభుత్వంవారు ఏర్పాటుచేయవలె ననియు పెక్కు తీర్మానములు గావింపబడెను. ప్రతితాలూకా లోక లంబాడీ సంఘము నేర్పరుచుటకు తీర్మానించబడెను. (స్వ. వి.)

ది కెనరా పల్పు & పేపర్ మిల్సు లిమిటెడ్,

బొంబాయి.

మేనేజింగ్ ఏజంట్లు,

విశ్వాస్ అండ్ కో.

రే పేపర్ మిల్సు, మన్‌ధ్వా అండ్ పదాంజీ మిల్సు, బాంబాయి, చేరియున్న ది డెక్కన్ పేపర్ మిల్సు, పనిచేయుచున్న కన్‌సరన్‌గా మేము తీసికొనియున్నామని తెల్పుట కెంతయు సంతసించుచున్నాము.

ఈ రెండు మిల్లులలో సాలుసరి ఉత్పత్తి 4000 టన్నులకు ముంచియుండును.

వివరములకై మా ప్రతినిధులకు వ్రాసికొనుము:—

మద్రాసురాజధాని, సంస్థానముల తరఫున,

ఆనంద్ బ్రదర్సు

గోరిబిదూరు (మైసూరు సంస్థానం).

యుద్ధోపకరణములు

వాటిఖరీదు

తుపాకిగుండు అణా 1

ఫిరంగి రు. 1,800

ఇస్తుకనంచులు 1 కి అణాలు 2

విమానవిధ్వంసక ఫిరంగి (చిన్నది) రు 40,000

పిస్తోలు రు. 50

తుపాకిగుండు మొదలు బాంబు విమానమువరకువుండే యుద్ధోపకరణములలో కొన్ని,—ధరలతోసహా ఇక్కడ కానవచ్చును.

మీరు డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్ల కోసము మదుపుపెట్టే ధనము—ముష్కర దండయాత్ర సాగించే శత్రువునుంచి మిమ్మూ మీ దేశాన్నీ రక్షించడానికి అవసరమయ్యే అయుధాలను సమకూరుస్తుంది.

పోరు విమానం రు. 1,40,000

రైఫిల్ రు 100

మధ్యతరగతి టాంకు రు. 2,07,000

రక్షణకు లాభానికి కానండి

బాంబుగన్ రు. 850

బాంబువిమానం రు 2 70 000,

డిఫెన్సు సేవింగ్సు సర్టిఫికెట్లు

ప్రతి పౌరునికు రు 3-9-0 లాభం. పోస్టాఫీసులనుంచి పూర్తివివరములు

ఇండియా సమరశ్రేణిని నిర్మింపుడు

బళ్లారి పురపాలక సంఘము

హైస్కూలులో ఉరుదు సెక్షను

ఉపయుక్తమై కమీషనరు సమాధానం

బళ్లారి, జూన్ 25 —

బళ్లారి పురపాలకోన్నత పాఠశాల అయిదవ క్లాసులో నుండిన రెండు హిందూ సెక్షనులలో నొకటిని ఉర్దూ సెక్షనుగా మార్చినందుకు కమిషనరు రాఘవరెడ్డిగారి చర్యను ఖండించుచూ ఇటీవల ఇచ్చట జఱిగిన బహిరంగసభలో తీర్మానమునకు, రాఘవ రెడ్డిగారు నిన్న జరిగిన పురపాలక సంఘ సమావేశములో సమర్థన నొసంగిరి ఛేర్మన్ డి ఎ రవూఫ్‌గా రధ్యక్షత వహించిరి. రాఘవ రెడ్డిగారు మాట్లాడుచూ, తొందరపడి బహిరంగసభలో పురపాలక సంఘ సభ్యులుకూడ ని దారోపణలు కావించిరనియు, యథార్థ స్థితి ఏమనగా 58 మహమ్మదీయ బాలురు, 36 హిందూ బాలురున్నారని ప్రధానోపాధ్యాయులు చెప్పుటచేత, ఖాళీగానున్న హిందూ సెక్షనులో మహమ్మదీయ బాలురను చేర్చుకొనవలెనని చెప్పబడెననియు, పిమ్మట హిందూ బాలురు వచ్చిరని తెలియుగానే, వారి కొరకు ప్రత్యేక సెక్షను నేర్పాటు చేసితమనియు చెప్పిరి. (స్వ వి)

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: తణుకు పి॥ గోదావరి.

Allenburys Glycerine & Black Currant PASTILLES

అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

PI 1-37

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భమొంటి రిజస్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0

సంతాన నిరోధము "పర్వతి" గర్భమొంటి రిజిస్టర్డు గర్భములాడు, ఆరోగ్యమును, చెరపక నక్రమ ప్రసవమును కలిగించును శాశ్వతముగా నుండుటకు రు. 3/- తౌకాలి కము రు 1-8-0 పోస్టేజి వేరు ఇంగ్లీషులో వ్రాయుడు

KAVIRAJ R. CHAKRAVARTHY,
24, Debendra Ghosh Road(A.P.M.)Calcutta
Phone South 308.

ఉచితము

అమెరికన్ న్యూగోల్డు ఏజన్సీని తీసుకొని నెలకు రూ 625/- లు సంపాదించుకొనగలరు. అది ఇండియా అంతటను ప్రఖ్యాతి గాంచినది. కాన దానిగురించి యెట్టి ఉపోద్ఘాతము అవసరములేదు దానివన్నె శాశ్వతముగా నుండును. ఈ బంగారముతో మీరు అందమైన ఆభరణములను చేయించుకొనవచ్చును. దీనివ్యాప్తికి ఒక శాంపిలు పెట్టెను పంచిపెట్ట నిశ్చయించుకొంటిమి ఈ పెట్టెలో సిస్టలైన 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, 2 జతల కొత్తరకపుగాజులు, 2 జతల చెవిపోగులు, రెండు బొంబాయిఫాషన్ ఉంగరములు నుండును. ఏజన్సీవరతులు, కాటలాగు ఉచితముగా పంపబడును. 2(2-94)

THE NEW GOLD SUPPLY CO. (A Pt. M)
Ravi Road, Lahore

త్వరలో గుణము నిచ్చు యీ టానిక్ ఆహారముతో మీ శరీరమును తిరిగి బలవర్చుకొనుడు

బలహీనమగుగా నుండి సన్నగా చిక్కిపోయినవారికి, ఖనిజ లవణములు, విటమిన్లతో తయారుచేయబడిన యీ ఔషధము క్రొత్త ఆరోగ్యమును, సత్తువను, బలమును చేకూర్చును.

అధికశ్రమ, మనోవ్యధ లేక నరముల అలసటవలన మీలోని ముఖ్య ఖనిజలవణములు, విటమిన్లు తగ్గిపోవుటవలన మీరు సన్నగిల్లి బలహీనులై, కృశించి, అలసిపోవుదురు ఈ అమూల్యవస్తువుల తిరిగి ప్రవేశపెట్టుడు. మీ శరీరమును తిరిగి బలవర్చుకొనుడు.. క్రొత్త ఆరోగ్యమును, బలమును పొందుటకు మీరు నూతన మార్గమును కనుగొందురు.

ద్విగుణీకృతమైన ఆహారము మరియు అమోఘమగు టానిక్ అగుటవల్లనే యిది ఒక వరప్రసాదముగా నెంచబడినది. ఇది అనుదినము మీకు ఆరోగ్యమునకు, బలమునకు—మీశరీరమును తిరిగి బలవర్చుటకు, శరీరమును, నరములను వృద్ధిచేయుటకు ఆవశ్యకమైన ఖనిజలవణములను, విటమిన్ "బి"ని సరియగు పాళ్లలో మీకు చేకూర్చును.

వైకెల్పులోకలిసిన ఆహారవిలువ అమోఘమైనది. ఇందుకు ఉదాహరణముగా, ఒక్క వారములో, 7 పౌనల మాంసమిచ్చునంత లోహము, 73½ పౌనల రేగుపండ్లు యిచ్చునంత భాస్వరము, 98 పౌనల బనానాలు యిచ్చునంత కాల్షియం, 12½ పౌనల తెల్ల రొట్టె యిచ్చునంత 'బి' విటమిన్ యిచ్చును. 12ముఖ్యఖనిజలవణములలోను వైకెల్పునందు 9 లవణములు, అయోడిన్ ఆహారము కలదని గుర్తించుకొనుడు. మీకవసరమగు పోషణ—క్రొత్తఆరోగ్యమును, బలమును చేకూర్చును.

నేటినుంచే వైకెల్పును వాడుడు. దాని అమూల్యమైన పోషణ మీశరీరమునకు పట్టిన కొలది మీరెల్లు వృద్ధిపొందునది అలసట, సత్తువగా యెట్లు మారునది.. బలహీనత బలముగా మారునది గమనించుడు. మీరు క్రొత్త ఆరోగ్యమును, సత్తువతో తేజరిల్లుదురు. నేడే ఒక సీసా కొనుడు.

ఉచితము! ఉచితశ్యాంపులాటకు నేడే వ్రాసుకొనుడు 'క్రొత్తఆరోగ్యము, సత్తువ, బలమును పొందుటెట్లు' అను ఉచితపుస్తకమునకు వ్రాయుడు ముల్లర్ అండ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ Dept 5395-L-6, 15 సంకురామచెట్టివీధి, మద్రాసు (Vikelp

ఆంధ్రదేశ వార్తలు

భట్టిప్రోలు

జూన్ 24.—భట్టిప్రోలులో, యిటీవల అగ్నిప్రమాదమువలన ఇండ్లు కాలిపోయిన వారి సహాయార్థమై భట్టిప్రోలు "సైరు రిలీఫ్ కమిటి" వారు వసూలుచేసిన రు 12,000 లు అగ్నిబాధితులకు పంచిపెట్టిరి (స్వ వి)

బెజవాడ

జూన్ 25.—ఏ. ఆర్. పి. డి ప్యూటి ఇనస్పెక్టరు జనరలుగారు మద్రాసునుండి బెజవాడ వచ్చి ఏ. ఆర్. పి. డిమాస్ట్రీమను చూచి వీరు ఇంతవరకు చేసిన పనులు తనిఖీ చేసి వెళ్లిరి (స్వ. వి.)

తెనాలి

జూన్ 25—తెనాలి తాలూకా హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘమునకు ఈ క్రిందివారు నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడిరి. అధ్యక్షులు శ్రీ లక్కరాజు బసరయ్య బి ఏ. బి. యల్., ఉపాధ్యక్షులు కొమ్మూరు కాశీ విశ్వనాథ శ్రేష్ఠి కార్యదర్శులు, బొమ్మస్వామినుబ్రహ్మణ్యం సి. హెచ్. నాగేశ్వరరావుగార్లు (స్వ వి)

తుని

జూన్ 25— యిచట గవర్నమెంటు ఆసుపత్రిలో డాక్టరుగా నుంటున్న శ్రీవర్తి పర్తి వెంకటరామస్వామిగారు యీమధ్యనే విశాఖపట్నం జిల్లాలో నరసపట్నంకు, బదలాయింపు అయిన సందర్భమున నెల్లూరులో పనిచేయుచుండిన గుజ్జారి సూర్యనారాయణగారు యిచట చార్జి పుచ్చుకొన్నారు (స్వ. వి.)

పాలకొల్లు

జూన్ 24:—ఇచ్చట గవర్నమెంటు డిస్పెన్సరీలో పనిచేయుచున్న డాక్టరు శ్రీ వెంకటస్వామి నాయుడుగారిని యిక్కడి నుంచి పూనాలో మిలిటరీ డ్యూటీకి బదిలీచేసినందున యీ సాయంత్రం 'మాయిడివారి' భవనములో శ్రీ అందే సత్యనారాయణమూర్తి నాయుడుగారు డాక్టరుగారి గౌరవార్థము అల్పాహారవిందొసగిరి. (స్వ. వి.)

భీమునిపట్టణము

జూన్ 23:-మ్యునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలల ప్రథమ వార్షికోత్సవ సందర్భమున జరుపబడిన పోటీలలో బాలుర పాఠశాల మున్సిపాలిటీలోను ఎక్కువ మార్కులను పొందుటవలన మొదటి వార్డు మ్యునిసిపల్ ఎలిమెంటరీ స్కూలునకు మెరిట్ సర్టిఫికెట్టు ఇవ్వబడెను. ఈ సందర్భమున ఆపాఠశాలలో పాఠ్యాయులు తమ సంతోషము కలిబుచ్చుటకుగాను ఈ నెల 20 వ తేదీని పురప్రముఖులకు అల్పాహార విందొసంగిరి. (స్వ. వి.)

నందివెలుగు

తెనాలి, జూన్ 25.—తెనాలితాలూకా నందివెలుగు గ్రామంలో శ్రీ కన్నెగంటి సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను యువజనులు సమావేశమై గ్రామయువజనసంఘాన్ని స్థాపించి ఈ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి

అధ్యక్షులు మానూరి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గోగినేని సుబ్బారావు, సభ్యులు: నన్నపనేని సుబ్బారావు, కన్నెగంటి రామమోహనరావు, కె. కోటీశ్వరరావుగార్లు (స్వ. వి.)

ఒంగోలు

జూన్ 25.— ఒంగోలు మున్సిపల్ కమీషనర్ జనాబ్ మెహిడీ హుస్సేన్ సాహెబ్‌గారు శ్రీ అద్దంకి సీతారామయ్యగారిపై తెచ్చిన మానవప్రపు దావాలో ఒంగోలు జాయింటు మేజస్ట్రేటు కె. కె. దాస్ ఐ. సి. ఎస్. గారు కేసును విచారించి శ్రీ సీతారామయ్యగారిని ఐ పి సి. 500 సెక్షన్ క్రింద చార్జిచేసి యీనెల 22 వ తేదీన తీర్పు చెప్పిరి. శ్రీ సీతారామయ్యగారిని దోషిగ నిర్ణయించి రు 300/- జరిమానా విధించి, దానిలో 100/- లు కమీషనరుగారి నష్టపరిహారము క్రింద యిప్పించిరి. సీతారామయ్యగారు వెంటనే కోర్టులోనే పైకము చెల్లించిరి (స్వ వి.)

నందిగామ

జూన్ 25:—నందిగామ తాలూకా నిర్మాణ కార్యక్రమ సంఘాల కార్యదర్శి సాధు రామకృష్ణయ్యగారు, తాలూకా కాంగ్రెసుసంఘ కార్యదర్శి, శ్రీ రేపాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠి సత్యాగ్రహి, లింగగిరి రాములు, శ్రీయుత వీరమాచనేని వెంకటేశ్వరరావుగార్లమీద కంచర్లలో నుపన్యసించిన సందర్భమున మోటారు ట్రాఫిక్ రూల్సుక్రింద 17-41 తేదీ పెట్టబడిన కేసు మార్చబడిన కేసు నందిగామ తాలూకా మేజస్ట్రేటుగారిచే విచారించబడి కొట్టివేయబడినది. ఈకేసుకు షుమారు 32 వాయిదాలు వేయబడినవి. (స్వ. వి.)

గుంటూరులో ఉపాధ్యాయుల బదిలీలు

మాజీ జిల్లాబోర్డు అధ్యక్షుని ఉత్తరువువె స్పెషలు ఆఫీసరు సర్కులరు

చీరాల, జూన్ 25 —

ఈ వూరిలో పనిచేయుచూ, గుంటూరు జిల్లాబోర్డు మాజీ అధ్యక్షునిచే బదిలీచేయబడిన ఉపాధ్యాయులకు గుంటూరుజిల్లాబోర్డు ప్రస్తుత స్పెషల్ ఆఫీసరుగారి వద్ద నుండి ఈ క్రింది ఉత్తరువు సాదరు చేయబడెను.

ఉత్తరువు

"11-6-42 తేదీనుండి అనగా బోర్డు రద్దు చేయబడినట్లు ఉత్తరవు వచ్చిననాటనుండి గుంటూరుజిల్లాబోర్డు మాజీ అధ్యక్షునిచే విద్యాశాఖాధికారులను సంప్రదించకుండా చాలా బదిలీ ఉత్తరవులు (ఉపాధ్యాయులకు) చేయబడెను. ఇది రూల్సుకు భిన్నముగాని 11-6-42 తేదీనుండి 15-6-42 తేదీవరకు గావింపబడిన ఉపాధ్యాయుల బదిలీలు రద్దుచేయబడినవి"

ఈ సందర్భములో షుమారు జిల్లాలో 5, 6 వందల ఆర్డర్లు మాజీ అధ్యక్షునిచే చేయబడినట్లును, అవి అన్నియు వివిధ విద్యాశాఖాధికారుల అభిప్రాయములకు పంపబడినట్లును తెలియుచున్నది. (స్వ. వి.)

యల్. ఐ. యం. స్కూలు పరీక్షలు

మరల జరుపవలెనని మహజరు

బెజవాడ, జూన్ 25 —

మద్రాసు యల్. ఐ యం స్కూలు నందు జరుగవలసిన మైమకున్న ఒకనెల ముందు గాపరీక్షలు జరిపిరనియు, విద్యార్థులు గాని, పేరెంట్సుగాని అటుల జరుగునని తలచియుండనందున యుద్ధపు వాడావిడివల్ల మద్రాసు వదలిపోయినవారు కాలేజికి రాలేక పోయిరనియు, అందువల్ల అప్పుడు జరిపిన పరీక్షలు సరిఅయినవి కావనియు, తిర్గి పరీక్షలు జరుపవలసినదనియు విద్యార్థుల తల్లిదండ్రులు మహజరుగాను విడిపిడిగాను మద్రాసు ప్రభుత్వమునకు తెలియపర్చుకొనిరని తెలియుచున్నది (స్వ వి)

నంద్యాలతాలూకాలో కుమ్మివ్యవసాయం

రిజర్వు అడవి వ్యవసాయమునకై ఇవ్వ నిర్ణయం

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, జూన్ 24 —

యీ జిల్లా యందు యింతకు పూర్వము ఆహార పదార్థముల 'కుమ్మి' వ్యవసాయ విధానము ననుసరించి పంటలుపండించుటకుగాను ప్రత్యేకింప బడిన దాదాపు 1715 ఎకరముల రిజర్వు అడవులందలి పొలములుగాక తిరుగా 810 ఎకరముల పొలమును ప్రత్యేకించుచు కర్నూలు జిల్లా కలెక్టరు అగు శ్రీ టి యస్. రాజయ్యగారు ఉత్తరువుప్రకటించియున్నారు. యీ పొలము యీ జిల్లాకు జెందినట్టియు అనంతపురము ఫారెస్టు డివిజనుకు సంబంధించినట్టియు రిజర్వు అడవులలోనిది డోను రేంజి నుండి 480 ఎకరములున్ను, కర్నూలు రేంజి నుండి 330 ఎకరములు ప్రత్యేకింపబడెను.

ఆహారపదార్థముల పండించ నభిలషించు రైతులు ఆ పొలమునకై అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారికి దరఖాస్తులను పంపుకొనవలసినదిగా దెల్పబడినది.

కారంచేడు మిడిల్ స్కూలు

ఉచితముగవిద్య గరపబడును

చీరాల, జూన్ 25 —

కారంచేడులో స్థాపింపబడిన రామన మిడిల్ స్కూలులో విద్య ఉచితముగ గరపబడుననియు విద్యార్థులవద్దనుండి జరుములు వసూలు చేయబడవని స్కూలు అధికారి శ్రీ కాటూరు జమీందారు యార్లగడ్డ రంగనాయకులుగారు ప్రకటించుచున్నారు. (స్వ వి)

మదరాసు హైకోర్టు

ఇన్సాల్వెన్సీ తగవు

అప్పీలునకు అనుమతి

(న్యా॥ కృష్ణస్వామయ్యంగార్, న్యా॥ కున్హి రామన్)

నెల్లూరు, జూన్ 26 —

ఇన్సాల్వెన్సీ జూరిస్ డిక్షనులో హైకోర్టువారిచ్చిన ఉత్తరువు బట్టి ఇన్సాల్వెన్సీ నివాసము పరిగానపుడు సక్రమమనా అను సందర్భమున వచ్చిన అప్పీలులో న్యాయమూర్తులు తీర్పు నిచ్చిరి

కేసువివరాలు

స్వామినాథ అయ్యర్ అనునతడు కోర్టు పరిధి జ్యూరిస్ డిక్షన్‌లోనే నివసించుచున్నాడని తెలిపి ఇన్సాల్వెంటుగ తనను ప్రకటించవలసినదిగ దరఖాస్తు పెట్టుకొనగ కోర్టువారు దాని కంగీకరించిరి. అతడు గావించిన ఒక అమ్మకముసందర్భమున 5000 రూపాయలు వస్తే అనునికి అతని మైనరుపుత్రునికి రావలసి యుండెను పై మొత్తములో ఇన్సాల్వెంటు రన్నులైటు, లైటిలు విక్రయాధికారము మొదలగునవి రామస్వామిఅయ్యరు అనునతనికి అఫిషియల్ అస్సయినీ అమ్మివేసెను అతడు సదరు కేసులో అప్పీలెంటుకు దానిని అస్సయిను చేసెను. సదరు అస్సయినీయు, ఇన్సాల్వెంటు పుత్రుడు ఇరువురు తమకు రావలెనంటే తమకు రావలెనని సదరు మొత్తమునకు క్లెయిము తెలిపిరి దానిపై ఇన్సాల్వెంటు దగ్గర కొన్నవి క్రితం యవరంసబ్ కోర్టులో కొన్నారు డిపాజిట్ చేయుచూ క్లీడరుసూట్ నమలు చేసెను ఇన్సాల్వెన్సీ పిటిషనులో గరిష్టస్తుదారుడు తప్పనివాసమును తెలిపిన కారణమున అఫిషియల్ అస్సయినీ ఇచ్చిన తీర్పరువు సక్రమము గాదనుచు హైకోర్టు వారికి సదరు విషయములో జ్యూరిస్ డిక్షను కేసని తీర్పునిచ్చిరి

హైకోర్టు తీర్పు

న్యాయమూర్తులు కోర్టువారి జ్యూరిస్ డిక్షను సందర్భమున గల అధికారములను కృత్యాస్థానములను తెలుపుచూ, ఇన్సాల్వెన్సీ కోర్టువారు నివాసమునుబట్టి బద్ధులైయున్నారనియు, దానిని బట్టి వారిచ్చు తీర్పు యథాతథ్యమైనదనూ, వారికి జ్యూరిస్ డిక్షను లేదనుటకు వీలు లేదనిరి. ఎల్. ఆర్ 8 సి పి 533 లో మిస్టర్ ఛేంబరువారి నిర్ణయమును ఇందుకు న్యాయమూర్తులు ఉల్లేఖించిరి 38 మద్రాసు 203 ననుసరించి ఎవిడెన్సు యాక్టులో 44 వ సెక్షనులో నిర్వచింపబడిన మోసములోనికి నివాసము తప్పుగ తెలుపబడినంత మాత్రమున సదరు సెక్షనుక్రింపకు తీర్పు రాదనుచూ అప్పీలుకు అనుమతించుచూ క్రిందికోర్టువారి తీర్పు త్రోసివేసిరి.

శ్రీ కె వి రామచంద్రఅయ్యర్ అప్పెలెంటు తరఫునను, కె కృష్ణస్వామయ్యంగారు రెస్పాండెంటుతరఫునను వాదించిరి.

భారతరక్షణ నిబంధనల కేసు

(న్యా॥ హార్విల్)

తాళ్లరేవు వాస్తవ్యులగు కె. భీమశంకరం వి. నరసింహం అను వారలు భైరవపాలెం వద్దర జపానువారు దిగారని అసత్యవార్తా ప్రచారము చేసిరని భారతరక్షణ నిబంధనల ననుసరించి వారిపై తూర్పుగోదావరి జిల్లా కాకినాడ సబ్ డివిజనల్ మేజస్ట్రేటుదగ్గర కేసు తెచ్చిరి జామీను దరఖాస్తును మేజస్ట్రేటు నిరాకరించుటచేదరఖాస్తుపై న్యాయమూర్తి సదరుదరఖాస్తు సెషన్సుజడ్జికి పంపగోరుచు ఉత్తర్వుల నిచ్చిరి

శ్రీ డి నరసరాజు ముద్దాయిల తరఫున వాదించిరి.

హైకోర్టు సెషన్సు

ఫోర్జరీ నేరము

మద్రాసు, జూన్ 25 —

(న్యా॥ సంబ్రదేశిఖ రయ్యరుగారి ఎదుట)

సి. తంగవేలు అనునతడు 11-11-41 వ తేదీన విలువగల సెక్యూరిటీపత్రముపై ఫోర్జరీ చేసి మోసగించెనని నేర మాపాదింపబడగా ముద్దాయి నేరస్థుడనని అంగీకరించెను న్యాయమూర్తి ముద్దాయికి తొమ్మిదిమాసములు కఠినశిక్ష విధించిరి

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 27 —12-30 గం॥

పవరను 1-కి (గోల్డుధర)	37-12-0
పవరను 1-కి (చిల్లరధర)	37-14-0
మింటు బార్ గోల్డు తు॥ 1-కి (రెడి)	49 8-0
గోల్డుమూసా తులము 1-కి	49-2-0
సీమ్ పంచి తులము 100-కి (రెడి)	81-4-0
పంచి ,, (డాయి)	83-4-0
పంచి తులము 1-కి	0-14-0

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 26 —

	నేటి ధర	నిన్నటి ధర
వెండి హాజరు	23-1/2	23 1/2
ఎయిడా	23-1/2	23-1/2
టైన్సుబార్ బంగారు పౌ	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జూన్ 26 —

	నేటిధర	నిన్నటి ధర
యుద్ధపత్రములు 3½%	పౌ 64/-	64/-
కాన్సోల్సు 2½%	82-1/4	82-1/4
కన్వర్షియోను 3½	107/-3/8	107-3/8
యుద్ధపత్రములు 3½	105/-	105/-
ఫండింగులోను 4%	115/-	115/-
రైల్వేషేరుల్సు 4%	114-1/2	114-1/2
గార్టర్డు బ్యా॥ ఐ. ఎ & సి.	6-7/8	6-7/8
ఈస్టరను బ్యాంకు	పౌ 4-1/4	4-1/4
హాంగ్ కాంగ్ షాంగీ బ్యాంకు	55½	54½
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	27¾	27¾

లండను మారకము

లండను, జూన్ 26 —

	నేటిధర	నిన్నటి ధర
లండను-మోంటెమీద	4.02-1/2	4 02-1/2
,, న్యూయార్కు	4 03½	4 03½
,, మాడ్రిడ్	40 5	40 5
,, మాంట్రియల్	4 43/4 47	4 43/4 47
,, బరన్	17 3/17 4	17 3/17 4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 26 —

	గురువారము క్లోజింగు	శుక్రవారము క్లోజింగు
జూలై	18 15/18 16	18 09/18 15
అక్టోబరు	18 59/18 59	18 48/18 48
డిసెంబరు	18.72/18 74	18 63/18 68
జనవరి	18 79/18.79	18 69/18 69
మార్చి	18 90/18 90	18 80/18 80
మే	— — —	18.88/18.88
మధ్యరకము హాజరు	19.83	19 81
July (Highest)	18 20 at	10 16
,, (Lowest)	18 02 at	2 05

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 26 —

వెనుకటి ముగింపు నేటి ముగింపు

టి. టి న్యూయార్కు లండనుమీద 4 03¾ 4 03¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 26 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి —

		రూ. అ. పై
గ్రోస్	(జూలై-ఆగస్టు)	193-4-0
ఫ్రా	(జూలై)	166-8-0
బెంగాల్	(జూలై)	162-0-0
గ్రోస్ అత్యధికధర	(జూలై-ఆగస్టు)	197-8-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	193-0-0

దూదిధర నిలుకడతో ప్రారంభమై కొద్ది హెచ్చుతగ్గులతో నుండెను తిరువాలూరి మందగించి ముగింపు వేళకు ఆలాగేనుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 26 —

అవిసెగింజలు	(సెప్టెం)	రూ 8-4-6
వేరుసెనగలు	(అక్టోబరు)	రూ 60-14-0

(ఆ ప్రె)

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 27 —

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగెజింపులు)

మెషిన్ పప్పు ఆఫీసరధర	15-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాంటి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కుధర	90-0-0
ఎక్సెల్లర్	95-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	12-8-9
ఆముదము (పిల్ డిలివరి) ఎక్సు సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాంటి 500 పౌనులు గల 1-పరకం	130-0-0 135-0-0

చక్కెర

ప్యాకీ యస్ యస్ పి. ఆర్.

సెల్లిపప్పం	32-2-9
మదరాసు ధర	31-2-9
"పాయర్లగోట"	30-12-9
"ఉయ్యూరు"	30-12-9

ది బాంబే లైఫ్

అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

బర్మాలోంచి, ఫెడరేటెడ్ మలయా స్టేట్సునుంచి తిరిగివచ్చి, యిప్పుడు దక్షిణ హిందూస్థానములో (భారత సంస్థానములతో సహా) స్థావర మేర్పరచుకొనిన మా కంపెనీ పాలసీదారులు, ఏజంట్లు వారి పాలసీకి సంబంధించిన విషయములలో మా ఉచితమైన సేవను ఉపయోగించుకొనవచ్చును

డబ్బు మా ఆఫీసులలో గాని, బ్యాంకర్సు వద్ద గాని చెల్లింపవచ్చును

ఏ వివరములకైనను మాకు వ్రాసుకొనుడు:—

MESSRS. KOCHIKAR BROTHERS, LTD.,

మెసర్సు. కోచ్‌కార్ బ్రదర్సు. లిమిటెడ్.,

భారత సంస్థానములతో సహా దక్షిణ ఇండియాకు చీఫ్ ఏజంట్లు.
మద్రాసు బ్రాంచి ఆఫీసు.
శేవాపేట, సేలం.

లేదా యీ దిగువ యే ఆఫీసుల కైనను వ్రాసుకొనుడు —

1. బాంబే లైఫ్ బిల్డింగ్, ఉడిపి.
2. విశ్వేశ్వరపురం సర్కిల్, బెంగుళూరు సిటీ.
3 పుతియూర, కాలికట్.
4. కార్ స్ట్రీట్, మెంగుళూరు.
5. సెంట్రల్ స్టేషన్‌రోడ్డు, ట్రివాండ్రం.
6 గిర్‌గాం, బొంబాయి నెం. 4.

మీ దాపున నున్న ఆఫీసునకు వ్రాసుకొనుడు.



Local Agents —
THE GENERAL ELECTRIC Co (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras.
& at Bangalore, Coimbatore & Hyderabad

(656)

స్టార్టు చేయుటకు & లైటుకు

నిర్బలుడవై
నిరుత్సాహివై
నీరసపుబ్రతుకు సాగింతువా?
? అమృత సేవించి
నిగనిగలాడే
నిండు జవ్వనము సాధింతువా?

అమృత

నరములకు పటుత్వము ప్రసాదించి రక్తమునకు పుష్టినిచ్చి జీవితము నానందమయముగ చేయగల ఔషధరాజము.

అమృత అన్నిచోట్ల దొరుకును.



మీ చిల్లరవర్తకులతోను, మాతోను ఓర్పు గల్గియుండుడు. పీడలలో స్థలము లేకపోవుటవల్ల నాగరికా ప్రపంచమున కంకటికిని కలిగిన కార్బన్ బిస్కట్లలోటునకు మేమేమిచేయజాలము. కాని మీరు కార్బన్‌బిస్కట్లను పొందగల్గినప్పుడు, వాటియొక్క శ్రేష్ఠతను మీరు వాటిలో చూడగలరు. వాటిశాణ్యదనములో కొరత చేయలేదు.

CARR'S TABLE WATER BISCUITS

కరకరలాడును, తేలికగానుండును, బలమునిచ్చును, రుచి నుండును.

MADE ONLY BY
Carr's of Carlisle
ENGLAND
© C567

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ లిమిటెడ్.

(ఇంగ్లాండులో స్థాపితము)

1942 సం॥ జూన్ 27 వ తేదీనుంచి టైంటేబిలు మార్పు

హౌరాస్టేషనునుంచి ముందుగా బయలుదేరు బి. యన్. రైల్వే ట్రైయినులు.

1942 సం॥ జూన్ 27 వ తేదీనుంచి హౌరాస్టేషనునుండి, సబర్బన్ ట్రైయినులు కాక ముందుగా బయలుదేరు యీదిగువ తెల్పిన ట్రైయినుల టైమింగులను ప్రజలు గమనింపగోరెదము.

ట్రైయిను నెం.	ప్రస్తుతము బయలుదేరు కాలము. గం. ని.	ఇకపైన బయలుదేరు కాలము. గం. ని.	ఎన్ని నిమిషములు ముందుగా బయలుదేరనది.
నెం. 16 అప్ గోమో ప్యాసింజరు	5-55	5-44	11
నెం. 6 అప్ ఖుర్దారోడ్డు ప్యాసింజరు	9-40	9-30	10
నెం. 4 అప్ మద్రాసు మెయిలు	15-55	15-36	19
నెం. 2 అప్ బొంబాయి మెయిలు	17-30	17 11	19
నెం. 84 అప్ రాంచి ఫాస్టు ప్యాసింజరు	19.10	18-40	30
నెం. 18 అప్ పురులియా-చక్రధర్‌పూర్ ఫాస్టు ప్యాసింజరు	20-55	20-07	48
నెం. 14 అప్ నాగపూర్ ప్యాసింజరు	21 45	21-30	15
నెం. 10 అప్ పూరి ప్యాసెంజరు	21-55	21-50	5

హౌరా సబర్బన్ సర్వీసులు

హౌరానుంచి ముందుగా బయలుదేరు లోకల్ ట్రైయినులు.

ట్రైయిను నెం.	ప్రస్తుతము బయలుదేరు కాలము. గం. ని.	ఇకపైన బయలుదేరు కాలము. గం. ని.	ఎన్ని నిమిషములు ముందుగా బయలుదేరనది.
నెం. 42 అప్ ఉలుబిరియా లోకల్	7 15	7.10	5
నెం. 104 అప్ డియల్‌టి లోకల్	9 05	8-51	14
నెం. 44 అప్ మిడ్నాపూర్ పాసింజరు (శనివారము నాడు తప్ప).	13 45	13-35	10
నెం. 44 ఎ అప్ మిడ్నాపూర్ ప్యాసింజరు (శనివారము నాడు మాత్రమే)	13-50	13-49	1
నెం. 38 అప్ మిడ్నాపూర్ లోకల్ (శనివారములు, ఆదివారములు, శెలవుదినములలో తప్ప).	16-50	16-49	1
నెం. 38 బి మిడ్నాపూర్ లోకల్ (ఆదివారం, శెలవుదినములలో మాత్రమే)	17-00	16-49	11
నెం. 32 ఎ అప్ పంచపరా లోకల్ (శనివారములలో మాత్రమే)	16-50	16-49	1
నెం. 32 బి అప్ మదడా లోకల్ (ఆదివారములు, శెలవుదినములు మాత్రమే)	19 20	19-09	11
నెం. 40 అప్ ఉలుబిరియా లోకల్ (ఆదివారములు, శెలవుదినములలోను తప్ప)	19-20	19-09	11
నెం. 36 అప్ మదడా లోకల్	21-04	20-39	25

హౌరా సబర్బన్ లోకల్ ట్రైయినుల రాకపోకలలో యింకను కొన్ని స్వల్ప మార్పులు చేయబడినవి. పూర్తి వివరములు స్టేషనుమాస్టర్లవద్ద తెలిసికొనవచ్చును.

హౌరా నాగపూర్ సెక్షన్

నెం. 1 డౌన్ బొంబాయి మెయిలు ఆదనముగా ఘట్సీలు, చకులియాలవద్ద నిలచును. హౌరాకు గం. 9-48 లకు అనగా 28 నిముషములు ఆలస్యముగా చేరును.

నెం. 2 అప్ బొంబాయి మెయిలు హౌరానుంచి గం. 17.11 నిలకు అనగా 19 నిముషములు ముందుగా బయలుదేరి, ఖరగ్‌పూరు నుంచి ప్రస్తుత టైమింగుల ప్రకారము ప్రయాణము చేయును.

నెం. 9 డౌన్ పూరి-హౌరా ప్యాసింజరు ట్రైయిను కుర్దారోడ్డునుండి గం. 20-50 నిలకు అనగా 25 నిముషములు ముందుగా బయలుదేరి, హరిదాసపూర్‌వద్దనుండి ప్రస్తుతపు టైమింగుల ప్రకారము ప్రయాణము చేయును.

నెం. 25 డౌన్ పూరీ-టాల్‌చేర్ ప్యాసింజరు ట్రైయిను పూరీనుండి గం. 0-55 నిలకు అనగా గం. 1-15 నిముషములు ముందుగా బయలుదేరి, జకీ డైపూర్ బిర్‌పురుషోత్తంపూరు, ప్యాసింజరు హాల్టులవద్ద ఆదనముగా నిలచును. కుర్దారోడ్డునకు గం. 2-25 నిముషములకు అనగా గం. 1-30 నిముషములు ముందుగా చేరును. అచ్చటనుంచి ప్రస్తుత టైమింగుల ప్రకారము టాల్‌చేర్‌కు ప్రయాణము చేయును.

నెం. 408 అప్ ఖరగ్‌పూర్ - గిద్నీ లోకలు ఖరగ్‌పూరునుంచి గం 19.0 నిలకు అనగా గం. 1-15 నిముషములు ఆలస్యముగా బయలుదేరి, ఆదేప్రకారం గిద్నికి ఆలస్యముగా చేరును.

నెం. 73 డౌన్, 78 అప్ నాగపూర్ - కాంటోన్ లోకల్ ట్రైయినులు నిల్చివేయబడును.

నెం. 87 డౌన్ నాగపూర్ - కాంటోన్ లోకల్ నాగపూరునుంచి గం. 22.0 నిలకు అనగా గం॥ 2-25 నిముషముల ఆలస్యముగా బయలుదేరి ఆదేప్రకారం కంటోన్కి ఆలస్యముగా చేరును.

హౌరా-వాల్తేరు సెక్షన్

నెం. 4 అప్ మద్రాసు మెయిలు హౌరానుండి గం. 15-36 నిముషములకు అనగా 19 నిలలు ముందుగా బయలుదేరి, ఖరగ్‌పూరునుండి ప్రస్తుతపు టైమింగుల ప్రకారము ప్రయాణము చేయును. ఈ ట్రైయిను ఇక్కడనుంచి జాజ్పూర్ స్టేషనువద్ద ఆగక రుపాన్ వద్ద ఆదనముగా ఆగును.

నెం 6 అప్ హౌరా-పూరీ ప్యాసింజరు ట్రైయిను కుర్దారోడ్డువద్ద నిల్చిపోవును. ఆదిహౌరానుండి గం. 9-30 నిముషములకు అనగా 10 నిముషములు ముందుగా బయలుదేరి కుర్దారోడ్డునకు గం. 9-15 నిముషములకు అనగా గం. 1-15 నిముషములు ఆలస్యముగా చేరును.

నెం. 23 డౌన్ విశాఖపట్టణం ఎక్స్‌ప్రెస్ పూరీ మరియు నెం. 21 డౌన్ మద్రాసు-పూరీ ప్యాసింజరు ట్రైయినులు కుర్దారోడ్డువద్ద నిల్చిపోవును. నెం. 24 అప్ పూరీ-విశాఖపట్టణం-కోరమండల్, మరియు నెం. 22 అప్ పూరీ - మద్రాసు ప్యాసింజరు ట్రైయినులు కుర్దారోడ్డునుండి బయలుదేరవు. ఈ మార్పులు ట్రైయినుల టైమింగులలో మార్చబడవు.

పోర్టు సెంటు జార్జి గెజిటు

(23—6—42)

ఎ. శ్రీనివాసులు నాయుడుగారు, ప్లాస్టిక్ మెడికలు కాలేజి లెక్చరరుగా (మదరాసు) నియమింపబడిరి

డి. రామనంద్రరావుగారు శ్రీమతి జానకి అబ్దుల్ కరీంగార్లు నెల్లూరు ఆస్పత్రియందు సంబంధిత వరకు గౌరవ అసిస్టెంటు మెడికలు ఆఫీసరుగ నియమింపబడిరి

పి. కుట్టప్పగారు కలవునుండి రాగానే వర్కులు జనరలు ఆఫీసు సూపర్నెంటుగ నియమింపబడిరి.

కె. శ్రీరామమూర్తిగారు బెజవాడ ఆస్పత్రియందు గౌరవ అసిస్టెంటు మెడికలు ఆఫీసరుగ నియమింపబడిరి.

టి. ఎస్. హరిజనుగారు, మదరాసు ఫుడు స్టేషను డిప్యూటీ కమిషనరుగారు జూలై 15 నుండి 2 నెలలు కలవొసంగబడిరి

ఇ. ఆర్. వార్డు క్లోజ్ గారు ఉత్తర ఆర్కాడుజిల్లా జిల్లాపోలీసు సూపర్నెంటుగ నియమింపబడిరి.

వేపా లక్ష్మణ్ పుగారు, రేడియో ఇంజనీరు జూను 18 నుండి 20 రోజులు కలవొసంగబడిరి. వారి పనులు ఎల్. ఏకాంబరంగారు ఎలక్ట్రికలు ఇంజనీరు చూచుదురు

బి. అప్పాస్వామిశెట్టిగారు, అనంతపూరు తాలీల్దారుగారు నిత్తూరు డిస్ట్రిక్టుకలక్టరుగ నియమింపబడిరి.

ఉద్యోగ నియామకాలు

మద్రాసు, జూన్ 26 — మాన్యుగోరాజా నెల్లూరు లెక్చరు ఎం. ఎస్. స్వామిగారు 11 రోజులు సెలవుపెట్టబడును. [illegible] పబ్లిక్ వర్క్సు సూపరింటెండింగ్ ఇంజినీరు నాహోంగారు మద్రాసు పబ్లిక్ వర్క్సు సూపరింటెండింగ్ ఇంజినీరుగ నియమింపబడిరి. [illegible] ఎస్. నెట్టిగారు రాజమండ్రి [illegible] ప్రిన్సిపాలుగ వ్యవహరించుచు [illegible] గోవిందమీనన్ [డి. ఇ. ఒ] గారు [illegible] క్రిస్టియన్ కాలేజి [అనంతపూర్] [illegible] నియమించబడిరి.

మదరాసు హైకోర్టు అడిషనలు జడ్జి

డి. బి. సి. ఎస్. కుప్పుస్వామిఅయ్యరు నియమింపబడిరి

న్యూఢిల్లీ, జూన్ 26;— కిలైర్డుజిల్లాసెషన్సుజడ్జి డి. బి. సి. యస్. కుప్పుస్వామి అయ్యరుగారిని జూలై 15 వ తేదీవరకు మదరాసు హైకోర్టు అడిషనలు జడ్జిగా గవర్నరుజనరలుగారు నియమించారు. (ఆ. ప్రె.)

జేసుదాసనుగారి కౌన్సిలు సభ్యత్వం

మదరాసు, జూన్ 27.— ఆల్బర్టు జేసుదాసనుగారు మదరాసునగరం సేవలుఫ్రంటు అర్గనైజరుగ ప్రభుత్వమువారిచే నియమింపబడినందున కౌన్సిలే మను సభ్యత్వం గోల్పోయినట్లు ప్రభుత్వం వారు ప్రకటించిరి.

స్థానికసంస్థల అధ్యక్షుల సమావేశం

మదరాసురాష్ట్రం మునిసిపలు అధ్యక్షులు కమిషనర్లు, జిల్లాబోర్డు అధ్యక్షులు, ఉపాధ్యక్షుల సభ జూలై 25 తేది జరుగును. ఎ. ఆర్. పి. నిమయములు చర్చింపబడును.

నిర్బంధితుల విడుదల

చెన్నపురి, జూను 26 — శ్రీ పి. జీవానందం, సి. ఫ్రాంసిస్ గారలు జెయిలునుండి విడుదలబడి ఈ రాష్ట్రమునందు గుండరాదని ఉత్తర్వులు జారీచేయబడెను.

వర్కర్లు పోలీసులు కొట్టుకొనుట

బేసిన్‌బ్రిడ్జివద్ద లూటీచార్జి

బేసిన్‌బ్రిడ్జిలో సంఘటన

మద్రాసు, జూన్ 26.— బేసిన్ బ్రిడ్జి స్టేషనులో వ్యవహరించుచుండిన పోలీసులు, కార్మికులు కొట్టుకున్న ఫలితంగా కొందరు గాయపడిరి రైల్వేలైనుదాట ప్రయత్నించెనని ఒక కార్మికుని తనవెంట రానివలసిందిగ ఒక పోలీసు కోరగా మిగిలిన వర్కర్లు నిరోధించగ కొట్లాట జరిగెను లాఠీచార్జి, రాళ్లు రువ్వుటయు సంభవించెను. ఈ సమాచారము తెలిసి సెంట్రల్ స్టేషను నుంచి ఒక సబ్‌ఇన్స్పెక్టరు పదిమంది పోలీసులతో తుపాకులతో వచ్చి గుంపును చెదరగొట్టి కార్మికులను రైలుపై పంపివేసెను సుమారు పెరంబూరు వర్క్‌షాపుకు చెందిన ఆంగ్లో-ఇండియన్ల పైనను ఒక ఇండియన్ పైనను, దొమ్మీకేసు రిజిష్టరు చేయబడెను. లాఠీచార్జి ఫలితంగా కొందరు గాయపడిరి

రైల్వే పోరంబోకులలో సాగు బడి

ఆహారపంటల పెంపొందించుటానికి ఈ రాష్ట్రంలో ఉన్న రైల్వే పోరంబోకుల సాగు చేయ నియ్యవలసినదిగ ప్రభుత్వం కోరారు. ఇందుకు ఎం. ఎస్. ఎం. కంపెనీవారొప్పుకున్నారు. 1942 ఫసలీకి మూడు సంవత్సరాలకు రెవన్యూ డిపార్టుమెంటువారు కౌలుకిస్తారు.

కార్మికుల జీవిత ప్రమాణం

20-6-1942 వారాంతానికి కార్మికుల జీవన ప్రమాణం గతవారంకన్న నాలుగు పాయింట్లు (180) హెచ్చింది బియ్యం, కూరలు, నూనె, బెల్లం ఖరీదు హెచ్చుటం దీనికి కారణం.

ఆంధ్ర సెనెటు ఎన్నిక

కోరాపుట్ జిల్లాబోర్డుమెంబరగు విద్యాధర్ సింగ్‌దేవ్‌గారు 17-6-42 నుండి మూడేండ్లు ఆంధ్రసెనెటు సభ్యులుగ ఎన్నుకొనబడిరని రిజిస్ట్రారు వ్రాయుచున్నారు.

17-8-42 నుండి శ్రీ కె. సర్వేశ్వర శాస్త్రిగారి సెనెటు మెంబరు ఉద్యోగం ఖాళీఅగుటవల్ల తిరిగి ఎన్నిక జరుపబడును.

బర్మా రక్షణార్థులు

చెన్నపట్నం, జూను 27:— 700 మంది బర్మా రక్షణార్థులు ఇవాళ వచ్చారు.

డిస్ట్రికలక్టరుల మార్పు

మదరాసు, జూను 27.— ఈ దిగువ డిస్ట్రికలక్టర్లు కమర్షలు టాక్సు ఆఫీసర్లు మార్చబడిరి —

టి. గజపతిరావునాయుడుగారు తూర్పు గోదావరి జనరలు డిస్ట్రికలక్టరుగ మార్చబడిరి.

గౌజు మోహీ ఉద్దీను సాహేబుగారు పి. గోదావరి కమర్షలు టాక్సు ఆఫీసరుగా మార్చబడిరి

ఇ. నరసింహారావునాయుడుగారు పడమటిగోదావరి కమర్షలు టాక్సు ఆఫీసరు నెల్లూరు ట్రజరీ డిస్ట్రికలక్టరుగను, నెల్లూరు జిల్లా ట్రజరీలోనున్న కె. రాజరత్నంగారు పి. గోదావరి కమర్షలు టాక్సు ఆఫీసరుగను మార్చబడిరి.

ఎ. కనుఅహమ్మదు సాహెబుగారు, ఏ. గోదావరి జనరలునుండి అక్కడనే కమర్షలు టాక్సు ఆఫీసరుగ నియమింపబడిరి.

కె. కేశవరావునాయుడుగారు, గుంటూరు కమర్షలునుండి జనరలు డిస్ట్రికలెక్టరుగా నియమింపబడిరి అక్కడి జనరలు డ్యూటీలో నున్న పి. రామమూర్తిగారు కమర్షలుటాక్సు ఆఫీసరుగ మార్చబడిరి.

టి. భాస్కరరావునాయుడు ఐ. సి. ఎస్. గారు సెలవునుండి రాగానే తూర్పు గోదావరిజిల్లా కలెక్టరుగ నియమింపబడిరి.

మలబారు ఖైదీల విడుదల

మలబారులో సెక్యూరిటీ ఖైదీలు 31 మంది సెలకోసారి ఎక్కడవుంటే అక్కడ పోలీసుకి దఖలు పడుచుండాలను షరతుపై విడుదల చేయబడిరి

శాసనసభ కాంగ్రెసుపార్టి మీటింగ్

వి. వి. గిరిగారి సూచన

శ్రీ. వి. వి. గిరిగారు తమకు తేబరుకసంబంధించిన పని ఉండుటవల్ల జూలై 15, 17 తేదీలకు మధ్యగాని జూలై 26 వ తేదీ అనంతరంగాని మద్రాసు శాసనసభ పార్టి మీటింగు ఏర్పాటు చేయవలసినదిగ ప్రకాశం గారికి డిల్లీనుంచి తంతి సంపగ దానిని ఎన్. రామనాథన్ (తిరువూరు) వారు పంపిరి. వారు కోరినప్రకారం ఏర్పాటు చేయవలసినదిగ ప్రకాశంగారు రామనాథన్‌కు వ్రాసిరి.

వరంగలు జయిలులో ఒక డిటెనను చనిపోవుట

వివరములనుగూర్చి హైదరాబాదు ప్రభుత్వప్రకటన

దక్కను హైదరాబాదు, జూన్ 26;— నైజాము సంస్థానములో వరంగలు సెంటలు జయిలులో వుంచబడిన డి. హెచ్ దేశాయిగారనే పేరు గల ఒక రాజకీయఖైదీ మరణమును గురించి నైజాము దొరతనమువారు ఒక ప్రకటన చేశారు.

"దేశాయిగారికి 20-5-1942 వ తేదీన రొమ్ముకొప్పి వచ్చింది. కొద్దిగా జ్వరం కూడా వచ్చింది. ఆ మరుసటి జయిలు హాస్పిటలులో అతనికి చికిత్స చేశారు. 25 వ తేదీని దేశాయిగారిని వరంగలులోని సివిలు హాస్పిటలుకు పంపారు 28 వ తేదీవరకు అతనిని అక్కడనే వుంచారు. అతనికి బాగా ఆరోగ్యము కలిగింది. అతనిని మళ్లీ సెంట్రలుజయిలుకు మార్చారు అతనికి 29 వ తేదీని విరేచనం కాలేదు. ఆ రాత్రి మధ్యాహ్నం మళ్లీ జ్వరంకూడా వచ్చింది. 31 వ తేదీని అతనిని మళ్లీ సివిలు హాస్పిటలుకు పంపారు. అది పిలెక్సియ అనే జబ్బు అని తలచి దానికి చికిత్సచేశారు. ఇతనికి ఎక్సరే పరీక్ష జరుగవలెను గనుక నితనిని ఉస్మానియా జనరలు హాస్పిటలుకు పంపవలెనని సివిలు సర్జను 3-6-42 తేదిని జయిలు సూపరింటెండెంటుకు తెలియజేశారు. సూపరింటెండెంటు దీనిని గురించి హైదరాబాదులోని హెడు ఆఫీసుకు వ్రాశాడు. ఆ పుత్తరం వారికి చేరకమునుపే అనగా 6 తేదీ వుదయమున దేశాయిగారు గుండెచలనం నిలచిపోవుటవల్ల చనిపోయారు ఇతడు తన పొరాడని యెవరూ యెన్నడూ కూడా అనుకోలేదు. సడెజబ్బు లక్షణాలు ఆకస్మికముగా 6 తేది వుదయమునసే కలిగాయి. ఇతడు చనిపోతాడని యెవరూ యెన్నడూ కూడా అనుకోనందున ముందుగా అతనిబంధువులకు తెలియజేయలేదు. అతడు ఆకస్మికముగ మరణించుటవల్ల అతనిబంధువులు రావడానికి వీల్లేకపోయింది. అతని బంధువులు రాయిచూరు జిల్లాలోనుంచి వరంగలు రావలసి వున్నది.

దేశాయిగారిని మరి యిద్దరు రాజకీయ ఖైదీలను వరంగలు సెంట్రలు జయిలులో ఒక ప్రత్యేకవార్డులో వుంచారు వీరి కన్నిసౌకర్యాలను అధికారులు కలుగజేశారు. దేశాయిగారిని యీ జయిలులోనికి తీసుకొనివచ్చినప్పుడు తూకము 119 పౌనులు. చివరకు 135 పౌనులు. జయిలులోవున్న రోజులలో యితనికి బలము హెచ్చినదేగాని తగ్గలేదు.

రాకపోకలు

మద్రాసు, జూను 27.— డా॥ బి. ఎస్. మూంజే కొచ్చిన్‌నుంచి ఇవాళ వచ్చారు.

సర్ అలెగ్జాండర్, సర్ రాజర్టు డేనిస్టన్, హెచ్. ఎం. హుడ్‌గారలు ఢిల్లీ వెళ్లిరి.

హెచ్. సి. పాఫ్‌వర్తు ఊటీనుంచి మద్రాసు వచ్చిరి.

పూరీ ప్యాసెంజరు ఇవాళ 7 గంటలు ఆలస్యంగా వస్తుంది.

నిర్బంధములు తొలగించుట

మదరాసు, జూన్ 27.— వి. వెంకట్రామశాస్త్రిగారు (అడ్వకేటు) బెజవాడలోనే యుండవలెనను నిర్బంధపుటుత్తరువును ప్రభుత్వంవారు తొలగించిరి.

కోయిల్పట్టి కుట్రకేసులోను 4 రు ఖైదీలపైని మదరాసు కుట్రకేసులో నల్గురుపైని ఉండిన నిర్బంధవాసము ఉత్తరువులు వారిని విడుదలచేసిన పిదప తొలగించబడెను. మదరాసు కుట్రకేసు ఖైదీలు ముగ్గురిని జెయిలునుండి విడిచినపిమ్మట అదివరకు డిటెన్షను ఉత్తరువు రద్దుచేయబడనందున వారిని వేలూరు జెయిలుకి మార్చియుండిరి కాని డిటెన్షను ఉత్తరువులుగూడ నిన్న రద్దుచేయబడినవి.

సి. రాజగోపాలాచారిగారు

బొంబాయి, జూను 26.— సి. రాజగోపాలాచారిగారు యీవాళ కూడా బొంబాయిలోనే వుంటారు. వీరు రేపు వార్ధా వెళతారు.

విమానాలద్వారా సరకులను వంపుట

వాషింగ్టన్, జూను 26 — సంయుక్తదేశాల సైన్యాలుండే స్థలాలకు, మనుష్యులను సామగ్రిని టపాను అందజేయటానికి ప్రపంచమంతట నాకాసైనిక విమాన రవాణాసర్వీసు ఏర్పాటు చేసినట్లు యీవాళ యుద్ధశాఖ ప్రకటించెను.

డర్బాను మీద విదేశీయ విమానం

డర్బాను, జూను 26.— డర్బానుమీద ఒకవిమానం బుధవారము రాత్రి ఎగిరినది. అది యేదేశపు విమానమో తెలియలేదు. క్రిందనున్నవిమానశ్రేణి ఖరంగులు కాల్చబడెను. కాని ఆవిదేశవిమానంతప్పించుకొనిపోయెను

బ్రేజిలువద్ద శత్రు జలాంతర్గాముల సప్లయికేంద్రం

బ్రేజిలు ప్రభుత్వ ప్రకటన

రియోడి జెనీరో, జూను 26 — దక్షిణ అమెరికాలోని బ్రేజిలు దేశంలో ఉత్తరప్రాంతమున మిరాన్హా పరగణాలోని సరూపేనదీ ముఖద్వారంలోనికి జర్మను జలాంతర్గామియొకటి వచ్చెనని వదంతికలదు సోదా చేయబడెనుగాని కన్పించలేదు ఆ జలాంతర్గామికి ఆధారమైనవారు ఎక్కడికలవో తెలియలేదు. పై పెర్కొన్న పరగణాలో జనాభా తక్కువ. గత అయిరోపా సంగ్రామంలో జర్మనువారలు కొన్ని ఆ ప్రాంతాలకు వచ్చియుండెను. అందువల్ల ఇప్పుడు కూడా శత్రు జలాంతర్గములు వచ్చెనను వదంతికి కొంత అవకాశం కలిగింది

9 మందిని ఖూనీచేయుట

(॥)

గ్రామంలో పార్టికలహాలు కారణం

ముద్దాయిలకు మరణదండన

లాహోరు, జూన్ 26.— పంజాబులో షేఖ్పూరాజిల్లాలోని ఒక గ్రామంలో రెండుపార్టీలవారికి రగాదాలు చిరకాలంనుంచీ, కలవు 70 మంది ఒకనాడు బల్లెములతో తుపాకులతో కత్తులతో నర్రములెక్కివచ్చి గ్రామంలో చెట్టుక్రింద కూర్చుండిన కొందరిని తుపాకులతో కాల్చి చంపిరి. ఒకబాలికను అడవిలోనికి ఎత్తుకొని పోయిచంపిరి చంపినవారిని దరికి చుక్కలు చేసి నీటిలో పారి వేసిరి. మొత్తం 9 మందిని చంపిరి. ఈనేరములో 13 మందికి లాహోరు అడిషనలు జిల్లాజడ్జీ, మరణదండన విధించెను.

కర్నూలు జిల్లాలో రెండు పార్టీలవారు కొట్టుకొనుట

కొందరు చనిపోవుట, చాలా మందికి గాయాలు తగులుట

కర్నూలు, జూను 27:— నేడీరీతిగా తరనికల గ్రామంనుంచి వార్త వచ్చింది.

"కర్నూలుకు 50 మైళ్ళదూరములో వున్న తరనికల గ్రామములో రెండుపార్టీల వారికి విరోధాలున్నాయి. ఈరెండు పార్టీల వారిమీదను డోనులో జరుగిన విజయల మేజస్ట్రేటుకోర్టులో సెక్యూరిటీ కేసులు చేయబడెను. ఈ నెల 23 వ తేదీని రెండుపార్టీలవారూ కోర్టుకువచ్చారు. ఆనాడు సాయంకాలము రెండుపార్టీలవారు స్వగ్రామములకు వెళ్లారు. వకపార్టీవారు ముందుగా కపత్రలా గ్రామమును చేరారు. 24 వ తేదీ వుదయమున రెండవ పార్టీవారా గ్రామానికి రాగానే ముందుగా ఆ గ్రామమును చేరినవారు వారిలో దాగివుండి వీరిని కొట్టారు. వారు కర్రలను గొడ్డళ్లనుకూడా వుపయోగించారు. 9 మందికి గాయాలు తగిలాయి. వారిలో 5 మందికి బలమైన గాయాలు తగిలాయి. వారిని కర్నూలులో హెడుక్వార్టర్సు హాస్పిటలుకు తీసుకొని వెళ్లారు.

దెబ్బలుతిన్న పార్టీలోని వారు కొందరు తప్పించుకొని పారిపోయి ముందుగా తరనికలు గ్రామమును చేరారు అక్కడ మరి కొంతమందిని చేర్చుకొని వీరు మళ్లీ కపత్రలా గ్రామంవరకు బయలుదేరారు. ఆ గ్రామంలో వీరిని కొట్టిన పార్టీవారిని సగము వారిలో వీరు కలుసుకున్నారు. అక్కడ మళ్లీ కొట్లాట జరిగింది. తుపాకులను కూడా కాల్చారు. ఇద్దరు వెంటనే చనిపోయారు. చాలామందికి గాయాలు తగిలాయి బలమైన గాయాలు తగిలినవారిని పత్తికొండ లో హాస్పిటలుకు తీసుకొని వెళ్లారు.

ఒకరిని అరెస్టుచేయుట

కర్నూలు హెడుక్వార్టర్సు హాస్పిటలులో యిన్‌పేషంటుగా వుంచబడిన రామిరెడ్డి అనే అతనిని నిన్న అరెస్టుచేశారు.

కర్నూలు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు విచారణ చేయుటకునిన్న సాయంకాలమున ఆగ్రామానికి వెళ్లారు.

జిల్లా మేజస్ట్రేటు రావుబహదూరు టి. ఎస్. రాజయయ్యగారిని యీవాళ పొద్దున్న దీనిని గురించి నేనడి - ను. పోలీసువారు తగినంతగా రిపోర్టు పంపలేదని ఆయన చెప్పారు.

(స్వ వి)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras

---

ఇంధనమువల్ల యీ బ్రాంచి మీద పూర్తి ట్రైయినుల రాకపోకలు యీ దిగువరీతిగా నుండును:—

అప్ ట్రైయినులు			కుర్దారోడ్డువద్ద ఆగించు ట్రైయినులు. గం. ని.
నెం. "ఎ" అప్ మటిల్. కుర్దారోడ్డు బయలుదేరు కాలం			5-30 నెం. 4 అప్ 6 అప్
నెం. 10 అప్ ప్యాసింజరు	,,	,,	14-37 నెం. 21 డౌన్
నెం. 26 అప్ ,,	,,	,,	22 17 నెం. 28 డౌన్
డౌన్ ట్రైయినులు.			
నెం. 25 డౌన్ ప్యాసింజరు పూరి		,,	0-55 నెం. 4 అప్ 24 అప్
నెం 5 ,, ,,	,,	,,	10-05 నెం. 21 డౌన్
నెం. 523 మిక్సెడ్		,,	12-30 నెం. 22 అప్
నెం. "ఎ" డౌన్ మటిల్		,,	18-40 నెం. 9 డౌన్ & 3 డౌన్

హౌరా - ఖరగ్‌పూర్ సెక్షన్

నెం 84 అప్ బర్కాకానా ఫాస్టుపాసింజర్ ట్రైయిను హౌరానుంచి గం. 18-40 కు, అనగా 30 నిముషములు ముందుగా బయలుదేరి జర్‌గ్రామంనుంచి ప్రస్తుత టైమింగుల ప్రకారం ప్రయాణం చేయును. ఈ ట్రైయిను డ్యూలటివద్ద కూడ ఆగును.

నెం. 14 అప్ నాగపూర్ ప్యాసింజరు ట్రైయిను హౌరానుంచి గం. 21-30 లకు, అనగా 15 నిముషములు ముందుగా బయలుదేరి ఖరగ్‌పూరునుంచి ప్రస్తుతపు టైమింగుల ప్రకారం ప్రయాణం చేయును. ఈ ట్రైయిను కుదడాలవద్ద కూడ ఆగును.

నెం. 16 అప్ గోమో ప్యాసింజరు ట్రైయిను హౌరానుంచి గం. 5-44 లకు, అనగా 11 నిముషములు ముందుగా, బయలుదేరి ఉలుబేరియనుంచి ప్రస్తుతపు టైమింగుల ప్రకారం ప్రయాణము చేయును.

నెం 18 అప్ హౌరా - పురులియా-చక్రధర్‌పూర్ ఫాస్టు ప్యాసింజరు ట్రైయిను హౌరానుంచి గం. 20-7 లకు, అనగా 48 నిముషములు ముందుగా, బయలుదేరి ఖరగ్‌పూరునుంచి ప్రస్తుతపు టైమింగుల ప్రకారము ప్రయాణము చేయును.

నెం. 10 అప్ పూరి ప్యాసింజరు ట్రైయిను హౌరా స్టేషనునుంచి గం. 21-50 లకు అనగా 5 నిముషములు ముందుగా, బయలుదేరి ఖరగ్‌పూరునకు 5 నిలలు ఆలస్యముగా చేరును.

కాశానగర్ - బడంపహార్ బ్రాంచి

నెం. 81 డౌన్, 82 అప్ కాశానగర్-బడంపహార్ మిక్సెడ్ ట్రైయినులపైన యేర్పాటుచేయబడిన ప్యాసింజర్ సర్వీసు నిలిపివేయబడును.

పురులియ-లోహార్దాగ నారోగేజ్ సెక్షన్

నెం. 136 అప్ రాంచి - లోహార్దాగా మిక్సెడ్, నెం. 135 డౌన్ లోహార్దాగా-రాంచి ప్యాసింజరు ట్రైయినులు నిలిపివేయబడును.

నెం. 135 డౌన్ పురులియ ప్యాసింజరు ట్రైయిను రాంచినుంచి గం. 16-53 లకు అనగా 10 నిముషములు ముందుగా, బయలుదేరి మూరీనుంచి ప్రస్తుతపు టైమింగుల ప్రకారం ప్రయాణము చేయును.

నెం. 131 డౌన్ పురులియా ప్యాసింజరు ట్రైయిను రాంచినుంచి గం 13-46 లకు, అనగా 20 నిముషములు ముందుగా, బయలుదేరి పురులియాకు అదేవిధముగా ముందుగా చేరుకొనును.

రాంచి, టంగర్ బాక్సీల మధ్యను ఒక అప్, డౌను మటిల్ సర్వీసు యేర్పాటు చేయబడును. ఇవి యీదిగువ టైమింగుల ప్రకారం ప్రయాణము చేయును.

అప్ మటిల్		డౌన్ మటిల్	
	గం. ని.		గం. ని
రాంచి బయలుదేరు కాలం	12 20	టాన్‌గర్ బాక్సీల బయలుదేరు కాలం	14-57
టాన్‌గర్ బాక్సీల చేరుకాలం	14-17	రాంచి చేరుకాలం	16-11

రాయపూర్ - రాజీం - ధంతారి నారోగేజి సెక్షన్

నెం. 184 అప్ ధాంతరి మిక్సెడ్ ట్రైయిను రైపూరునుంచిగం. 8-30 లకు అనగా 2.40 గం. లు ఆలస్యముగా బయలుదేరి ధాంతరికి అదేవిధముగా ఆలస్యముగా చేరును.

నెం. 186 అప్ రాజీం మిక్సెడ్ ట్రైయిను రాయ్‌పూర్‌నుంచి గం. 16-10 నిలలకు అనగా గం. 2 20 నిముషములు ఆలస్యముగా బయలుదేరి రాజీం అదేవిధముగా ఆలస్యముగా చేరును.

నెం. 183 డవును రాయ్‌పూర్ మిక్సెడ్ ట్రైయిను ధాంతరినుంచి గం.15 లకు అనగా గం 2 22 నిలలు ఆలస్యముగా బయలుదేరి రాయ్‌పూర్‌కు అదేవిధముగా ఆలస్యముగా చేరును.

నెం 185 డవును రాయ్‌పూర్ మిక్సెడ్ ట్రైయిను రాజీంనుంచి గం. 5 30 నిలలకు అనగా 50 నిముషములు ముందుగా బయలుదేరి రాయ్‌పూర్‌నకు అదేవిధముగా ముందుగా చేరును.

నెం. 301 డవును రాయ్‌పూర్ మిక్సెడ్ ట్రైయిను ధాంతరినుంచి గం. 7.10 నిలలకు అనగా 25 నిముషములు ముందుగా బయలుదేరి రాయిపూర్‌నకు అదేవిధముగా ముందుగా చేరును.

ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజరు,

23 — 6 — 42.